THE ANDHRA PATRIKA-MADRAS.

శ్రీ రాములుగారి భౌతిక దేహానికి దహన సంస్కారాలు —6 వ పేజీ

ఆంధ్రపత్రిక

కెన్యా రాష్ట్రీక మిషనర్లకు విశేషాధికారాలు —5 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 256 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 18-12-1952 వెల 1 అణా హాలీ 0-1-2.

ఆంధ్రరాష్ట్రశీఘ్రనిర్మాణానికితీసుకోవలసిన తక్షణచర్యలపరిశీలన

త్వరలోమద్రాసుకుఉన్నత న్యాయాధికారిక

రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రధాన మంత్రినెహ్రూ ఉత్తరప్రత్యుత్తరాలు

విచారణ 30 రోజులో పూర్తికావాలని విచారణాధికారికి కేంద్రప్రభుత్వా దేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 16, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు గైకొనవలసిన "నిశ్చితమైన చర్యలను"గూర్చి నివేదిక పంపడానికి ఒక ఉన్నత న్యాయాధికారిని సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తినిగాని, ఏదో ఒక రాష్ట్రీయ హైకోర్టు సీనియర్ జడ్జినిగాని-నియమిస్తున్నట్లు త్వరలో భారతప్రభుత్వం ప్రకటనచేస్తుందని పి టి ఐ రాజకీయవిలేఖరితెలుపుతున్నాడు

ఈ న్యాయమూర్తి మద్రాసువెళ్లి ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి గైకొనవలసిన చర్యలనుగూర్చి విచారించి 30 రోజులలో నివేదిక పంపాల్సి వుంటుంది, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సాధ్యమా? సాధ్యంకాదా? అనే విషయమై నివేదిక పంపడానికి మద్రాసుకు ఈ న్యాయమూర్తిని పంపడం లేదు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి గైకొనవలసిన నిశ్చితమైన చర్యలనుగూర్చిన్నీ ఈ రాష్ట్రస్థాపన సందర్భమున నియమించాల్సి వచ్చే బౌండరీ కమిషను విచారించాల్సిన విషయాలనుగూర్చిన్నీ, లేదా పరిస్థితులను చక్కజేసి త్వరలో ఆంధ్ర రాష్ట్రమును స్థాపించేటందుకు నియమించాల్సిన మరేకమిటైనా విచారించాల్సిన విషయాలనుగూర్చి ఈ న్యాయమూర్తి నివేదిక పంపాల్సివుంటుంది

ఈ విషయమై ప్రధాని నెహ్రూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి రాజగోపాలాచారిగారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్ర స్థాపనకు పూర్వము అవసరమయ్యే చర్యలను భారతమంత్రివర్గం చర్చించి నిర్ణయాలు చేయాల్సి వుంటుంది ఈ సమస్యను విచారించడానికి మంత్రివర్గం రేపో ఎల్లుండో సమావేశ మవుతుందని తెలుస్తున్నది

నిర్వివాద తెలుగు ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రమును నిర్మించే టందుకు తాము యిదివరకే చర్యలు గైకొన్నట్లు సభికులకి తెలిపేందుకు ప్రధాని తనకు అధికార నిచ్చారనీ డా॥రాధాకృష్ణన్ నేడు రాజ్యసభ అనౌన్స్‌మెంట్సులో ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి త్వరలో మరికొన్ని చర్యలు తీసుకుంటారని యుధాబిధిగా తీసుకునే మరికొన్ని చర్యలకు యివి దారి తీయవచ్చునని ప్రధాని స్వయంగా నేడు ప్రజాసభలో ప్రకటించారు

రాజ్యాంగ విధానమునందలిమూడో సూత్రము ననుసరించి పార్లమెంటు వారు శాసనపూర్వకంగా ఈ క్రొత్త రాష్ట్రాన్ని యేర్పరచాల్సి వున్నది అధ్యక్షుని అనుమతి పొందిన తరువాతనే ఇట్టి బిల్లును పార్లమెంటు ప్రతిపాదించ వీలవుతుంది అనుమతి యివ్వడానికి పూర్వం అధ్యక్షుడు రాష్ట్రీయ శాసనసభ అభిప్రాయం తెలుసుకోవలసి వున్నది

నెహ్రూతో సీతారాం ప్రతినిధుల చర్చలు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై కేంద్ర మంత్రులతో చర్చలు జరపడానికి వచ్చిన స్వామి సీతారాం ప్రతినిధులు డాక్టర్ ఆమంచర్ల శేషాచలపతిరావు, శ్రీ వేతి వెంకటాచలపతిగార్లు నేడు ప్రధాన మంత్రి నెహ్రూను కలుసుకున్నారు ప్రధాన మంత్రి ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భంలో తాను కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగూడా త్వరలో నే రాష్ట్ర నిర్మాణ ప్రకటనను చేయగలనని చెప్పినట్లు తెలుస్తున్నది మదరాసు ముఖ్య మంత్రితో తానీ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లుగూడా పండిట్ నెహ్రూ వీరికి చెప్పినట్లు తెలుస్తున్నది

అయితే రాష్ట్ర నిర్మాణం గురించి ఏ ప్రకటన చేయడానికైనా ముందు తాను ఆంధ్ర నాయకుల ఖచ్చితమైన అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు చేసిన "ప్రతిపదిక" ను వీరందరూ ఎంతవరకు అంగీకరించారో కూడా తెలుసుకోవడం అవసరమని ప్రధాని అభిప్రాయ పడుతు

(5వ పేజీ చూడుడు)

శ్రీరాములుగారి మరణానికిముక్కోటి

ఆంధ్రుల సంతాపం

రాష్ట్రం అంతట హర్తాళ్లు సానుభూతి సభలు

శ్రీరాములుగారిఆశయసాధనకు బొంబయిఆంధ్ర మహాసభ కార్యదర్శి ప్రాయోపవేశం

బొంబాయి, డిసెంబరు 16 బొంబాయి తెలుగువారి ఆంధ్రరాష్ట్ర స్థాపన వాంఛను వెల్లడించడానికిన్నీ, ఈ సమస్యపై భారతప్రభుత్వ వైఖరికి అసమ్మతి తెలపడానికిన్నీ బొంబాయి, సమాజ్ వాడీ ఆంధ్రమహాజన సభ కార్యదర్శి శ్రీ రాజాగారు వెంకయ్య పన్కాంతి గారు నేడు నిరవధికమైన ఉపవాసదీక్ష ప్రారంభించారు

బొంబాయి ఐక్యకేరళసమితి కార్యదర్శి ఉద్బోధ

బొంబాయి, డిసంబరు 18 శ్రీపొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశం మరణం విషయమై వ్యాఖ్యానిస్తూ బొంబాయి మరుసటివ మలయాళి ఐక్యకేరళ సమితి కార్యదర్శి ఈవిధంగా చెప్పతున్నారు కేంద్రప్రభుత్వ ఉదాసీనభావం గర్హ్యము ఈ ఉద్యమానికి బలి అయ్యే వారిలో శ్రీరాములుగారు ఆఖరువాడు కాకుండా శ్రీరాములుగారు యే మహోద్యమముకన్నా అమూల్యమైన తన ప్రాణమును బలియిచ్చారో ఆ ఉద్యమమును ప్రజలు సాగించాలి.

శ్రీరాములు త్యాగం అధికారుల కళ్లుతెరుస్తుందనే ఆశ

కలకత్తా డిసెంబరు 16 కలకత్తా ఆంధ్రసంఘం వారు నేటిపాయంకాలం సభ చేసి శ్రీపొట్టి శ్రీరాములుగారి మరణమునకు దుఃఖం వెల్లడించారు శ్రీపొట్టి శ్రీరాములుగారి త్యాగం యిప్పటికైనా అధికారుల కండ్లు తెరుస్తుందని, ఆంధ్రరాష్ట్రం యేర్పడాలని ఆంధ్రులు యెంతగా వాంఛిస్తున్నారో యిప్పటికైనా వారు గ్రహిస్తారని సభవారు చేసిన తీర్మానం ఆశిస్తున్నది శ్రీరాములుగారి స్మృతినిగౌరవించడానికి సభవారు రెండు నిమిషాలు నిశ్చిబ్దంగా నిలుచున్నారు

పూనాలా కాలేజి అధ్యాపకులు విద్యార్థుల సానుభూతి

పూనా, డిసంబరు 16. పూనాలా కాలేజివిద్యార్థులు, అధ్యాపకులు నేడు సభ చేసి శ్రీపొట్టి శ్రీరాములుగారి మరణమునకు గాఢసంతాపమును వెలడించారు శ్రీపొట్టి శ్రీరాములు గాంధి మహాత్ముని నిజమైన అనుచరుడు గాంధి మహాత్ముని కార్యక్రమమును ఆయన త్రికరణ శుద్ధిగా కొనసాగిస్తూవుండెను ఆయన ఒక్క ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే మరణించలేదు భాషారాష్ట్ర సిద్ధాంతంకోసం ఆయన ప్రాణాలను బలి యిచ్చారు. ఆయన మరణము మన ఉత్సాహమును ద్విగుణీకృతం చేయుగాక! భాషారాష్ట్రాలికై మనం తీవ్రంగా కృషి చేసెదముగాక!" అని సభవారు చేసిన తీర్మానం తెలుపుతున్నది

కేరళ కమ్యూనిస్టుపార్టీ కోర్కె

ఎర్నాకులం, డిసెంబరు 17 నిర్వివాద ఆంధ్ర ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రమును యేర్పరిచే సమస్యను ఈ పార్లమెంటు సమావేశంలో నే నిర్ణయించాలని కేరళ కమ్యూనిస్టు పార్టీ వారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణమును పురస్కరించుకొని కోరతున్నారు శ్రీరాములుగారి స్మృతిని గౌరవించడానికి కేరళమునందలి కమ్యూనిస్టులు, ఇతర పార్టీలవారు సభలు, ప్రదర్శనాలు చేయాలని కేరళ కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేశారు

ఖరగ్‌పూరుఆంధ్రరైల్వే కార్మికుల హర్తాల్

ఖరగ్‌పూరు, డిసెంబరు 16 శ్రీపొట్టి శ్రీరాములు మరణవార్త విన గానే మూడువేలమంది ఆంధ్ర కార్మికులు రైల్వేకర్మాగారమునందలి తమ పనిపాటలు వదలి శాంతియుతంగా వెళ్లిపోయినారు తిరువాత వివిధ కార్యాలయాల సిబ్బందికూడా వారిలో చేరారు అపరాహ్ణ సమయమున ఆంధ్రభవనంలో సభ జరిగింది. శ్రీరాములు గారి నిరశనదీక్షపట్ల సానుభూతి తెలుపుతూ పలువురు ఉపన్యసించారు

తెలుగు మంత్రులు రాజీనామా లివ్వాలి

కర్నూలు సభ తీర్మానం

కర్నూలు, డిసెంబరు 16 ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సమస్య విషయంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారి వైఖరిపట్ల నిరసనగా తెలుగు మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా లివ్వాలని నేటి సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల గౌరవచిహ్నంగా, పట్టణ కాంగ్రెసుపార్టీ యువజన ఫెడరేషన్ మొదలయినవాట సంయుక్త యాజమా

(2-వ పేజీ చూడుడు)

రాష్ట్రంలో వాల్గుచోట్ల పోలీసుల కాల్పులు

నెల్లూరులో 4 గురి మరణం, 17 మందికి గాయాలు

రైలు స్టేషన్లపై దాడి: రాకపోకలకు ఇంకా ఆటంకం తొలగలేదు

మద్రాసు, డిసెంబరు 17. పొట్టి శ్రీరాములుగారి మరణమునకు విచారం తెలుపుతూ సానుభూతి ప్రదర్శనలు జరిపే సందర్భంలో, నెల్లూరు, అనకాపల్లి, తాడేపల్లిగూడెం రాజమహేంద్రవరంలో ప్రజ్వరిల్లిన అశాంతి చర్యలను అణచడానికి కాల్పులు జరిగినట్లు వార్తలు వచ్చినవి. నెల్లూరులో పోలీసులు రెండుచోట్ల మూడుసారు కాల్పులుచేశారు. నల్లురు మరణించారు 17 మంది గాయపడ్డారు అనకాపల్లిలో జరిగిన కాల్పుల ఫలితంగా ఇద్దరు మరణించారు 7 గురు గాయపడ్డారు తాడేపల్లిగూడెంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు గాయపడినట్లు తెలుస్తున్నది

మంత్రుల అత్యవసర సమావేశం

నిన్న మధ్యాహ్నం రెండు సార్లు ఆర్థికమంత్రి సి సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన మంత్రివర్గ మందిరంలో మంత్రులు సమావేశమై ఆంధ్ర జిల్లాలోను, నగరంలోను ఏర్పడిన అత్యవసర పరిస్థితినిగూర్చి చర్చించారు శాంతిభద్రతల స్థాపనకు అధికారులకు విచక్షణాధికారాలను ఇచ్చారని తెలిస్తోంది తంజావూరుజిల్లా తుపాను బాధిత ప్రాంతాల్లో పంచాయం చేస్తున్న తక్కణ పరిస్థితి రాజగోపాలాచారికి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలియజేయబడింది ఉత్తర జిల్లాల్లోను, మద్రాసు నగరంలో పోలీసుబందోబస్తు బాగా చేయబడింది మంత్రుల ఇండ్లకు అదనపు బందోబస్తు చేయబడింది రాత్రల్లా పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతూ ఉన్నారు.

తుని, అనకాపల్లిమధ్య, నెల్లూరు ప్రాంతాల రైలుబండ్లకు మొప్పం వచ్చినట్లు వార్తలు వచ్చినవనీ, విజయవాడలో కల్లోలం జరిగిందనీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు

సుబ్రహ్మణ్యంగారి ప్రకటన

ఆర్థికమంత్రి సి సుబ్రహ్మణ్యం గారు పత్రికాప్రతినిధులతో ఇట్లా చెప్పారు "శ్రీరాములుగారి మృతికి నేను దురదృష్టవంతుడ్నైనందుకు తానమ్మిన దానికి ఒకవ్యక్తి ప్రాణాన్ని బలిఇవ్వడానికి సంసిద్ధుడై, ప్రాణాన్ని అర్పించడమను నేది చాలా గొప్ప కార్యం రాజకీయ ప్రయోజనాలకు ఉపవాసాలు సాగించడం జాకు గిట్టకపోయినా శ్రీరాములుగారు ఆంధ్రదేశ శ్రేయస్సుకోసం చేసిన ఆత్మబలిదానం మటుకు అవన్నీ సామాన్యమైనది వీరి మృతి వల్ల ఎట్టి ద్వేషమూ ఎప్పుడూ ఉండరాదు. ఎందుకనలనంటే నిజమైన సత్యాగ్రహి రాగద్వేషాదుల కతీతుడు

నెల్లూరులో కాల్పులు

నెల్లూరు, డిసెంబరు 17 ఆంధ్రరాష్ట్రోద్యమంలో తనిశాన్నర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణవార్త యిక్కడ ప్రజల్లో చాలా వుద్రేకం కగిలించింది. రెండుచోట్ల పోలీసులు కాల్పుగా మొత్తం యింతవరకు 4 గురు మరణించారు ఒక 7 యేండ్ల బాలికతో సహా 17 మంది గాయపడ్డారు

నిన్న సాయంకాలం 5 గంటలకు బోటరు సిగ్నల్ దగర ఒక మూడో తరగతి రైలుపెట్టెను ఎవరో తగలపెట్టారు తాలూకాపోలీసుస్టేషను, డిప్యూటీపోలీసుసూపరింటెండెంటు కొంతి మంది పోలీసులతో అక్కడికి, పరుగెత్తుకువచ్చారు ప్రదర్శకులు అగ్ని మాపక యంత్రంమీద పోలీసులమీద రాళ్లుతు వ్యాగా పోలీసువాను తగలబెట్టారు పరిస్థితి తీవ్రరూపం ధరించనందువల్ల

(3-వ పేజీ చూడుడు)

పరిస్థితితీవ్రతను గుర్తించాం

పార్లమెంటులో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 "ఆంధ్ర ప్రాంత పరిస్థితిలో తీవ్రతను భారతి ప్రభుత్వం గుర్తించింది అయితే ప్రభుత్వం దానికి హడావిడిపడి ఏదో ఒక నిర్ణయం చేయటంవల్ల పరిస్థితులు పరిష్కారంకావు అట్లా ప్రభుత్వాన్ని అడావుడిపెట్టి నిర్ణయం చేయించటమే ప్రతికూలపక్షపు విరామతీర్మానాల ఉద్దేశ్యం అని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రతికూలపక్ష పక్షులు పొట్టి శ్రీరాములుగారి మరణానంతరం ఆంధ్రప్రాంతంలో ఏర్పడ్డ అశాంత పరిస్థితులను చర్చించాలని తెచ్చిన విరామ తీర్మానంగురించి జవాబిస్తూ ప్రకటించారు

శాంతి, భద్రతలు రాష్ట్రప్రభుత్వానికి పరిబంధించిన సమస్యకనుక తీర్మానాలను అనుమతించేదలేదని డిప్యూటీ స్పీకర్ అనంతశయనంగారు తోసివేశారు.

ఆంధ్రదేశంలో రైల్వే ఆస్తులకు కలిగినవస్థాన్నిగురించి వివరాలను రైల్వే మంత్రి సేకరించి పార్లమెంటుకు తెలియజేసారని అనంతశయనం గారు సూచించారు.

"కేంద్రమంత్రివర్గం పరిశీలిస్తున్నది"

నిర్ణయానికి రాగానే ప్రకటిస్తామని రాజ్యసభలోమంత్రిబిశ్వాస్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: "ఆంధ్రరాష్ట్ర స్థాపన సమస్యను ప్రస్తుతం కేంద్రమంత్రివర్గం ఆలోచిస్తున్నది ఒకనిర్ణయానికి వచ్చిన వెంటనే అది ప్రకటించబడుతుంది శాంతి, భద్రతల రక్షణకు కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నది" అని కేంద్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి సి. సి. బిశ్వాస్ నేడు స్టేట్స్‌కౌన్సిల్‌లో వెల్లడించారు.

అనుధివేశాలి అయిన ఒక వ్యాయమూర్తిని ఈ సమస్యపై పరిశీలనకు మదరాసుకు పంపి 80 రోజులలోగా నివేదికను తెప్పించటానికి కేంద్రం ఆలోచిస్తున్నదని నేటి ఉదయం పత్రికలు ప్రకటించిన వార్త మీద కమ్యూనిస్టు వాయకుడు పి సుందరయ్యగారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ బిశ్వాస్ పై అంశాన్ని వెల్లడించారు.

"ఈ విషయమై ప్రభుత్వం పార్లమెంటులోగాని కౌన్సిల్‌లోగానీ కంటికి ఒక ప్రకటన చేయటం అవసరం దీనివల్ల ఆంధ్రప్రాంతంలో పరిస్థితి కొంతవరకు చల్లబడుతుంది" అని సుందరయ్యగారు అన్నారు

అధ్యక్షురాలగా, పి. జి. కె రెడ్డి (మైసూరు సోషలిస్టు) గార్లు మాట్లాడుతూ, ఆంధ్రప్రాంతంలో ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగుతున్నదనీ, కొబట్టి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలనీ కోరారు జరుగుతున్న దారుణ్య చర్యలు నివారించేందుకు త్వరలో చర్యతీసుకున్నట్లుగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయటానికా అని పి రాజగోపాలా (మద్రాసు-కాంగ్రెసు) గారు సుందరయ్యగారిని ప్రశ్నించారు

"ప్రభుత్వ నిర్ణయాలు (మద్రాసుకు జడ్డిని పంపే విషయం) పత్రికలకి తెలుస్తున్నప్పుడు, ప్రభుత్వంతానే చేసిన నిర్ణయాలను తక్షణం ఎందుకు ప్రకటించకూ అర్థంకాకుండా ఉన్నది" అని సుందరయ్యగారు అన్నారు

డా. రాధాకృష్ణన్ నమ్మకం

ఈ వ్యవహారంలో కొన్ని స్వల్ప వ్యవధిప్రశ్నలు వచ్చినవనీ, వాటిని అనుమతించే విషయం తాను ఆలోచిస్తానని కౌన్సిల్ అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణ ప్రకటించారు అతి త్వరలో కేంద్రప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని తనకు గట్టి నమ్మకం ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

ఇంకా జాగేనా?

"శ్రీరాములుగారు ఉపవాసదీక్ష అంతకాలంపాటు సాగించినప్పుడు కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయలేకపోయిందా?" అని రంగారావు ప్రశ్నించారు.

ప్రభుత్వం చెపుతున్నది చూస్తే లోకంగురించి దిగలబడుతుండగా వీధిలో చక్రవర్తి ఫిడేలు వాయించాడన్న సామెతే జ్ఞాపకం వస్తున్నదని దివి చౌదరి రాజా (మద్రాసు-స్వతంత్ర) వ్యాఖ్యానించారు.

కేంద్రమంత్రివర్గం ఒక నిర్ణయానికి వచ్చేవరకూ ఆ విషయమై తాకేమీ హామీ ఇవ్వలేనని బిశ్వాస్ అన్నారు.

ఆపైన చర్చను నిలిపివేస్తూ అధ్యక్షుడు రూలింగ్ ఇచ్చారు

నెహ్రూ ప్రభుత్వ బుద్ధిపూర్వక ఆలస్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 16; ఆంధ్ర మహాజనుల చిరకాల వాంఛాసిద్ధికి ఆంధ్ర మాతృపుత్రరత్నమయిన శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన మహాత్యాగము ఆంధ్రరాష్ట్ర స్థాపనకై జరిగిన పోరాటంలో ఆంధ్రులందరికీ నిరంతరోత్సాహం జనకంగా వుంటుందని భారతి కమ్యూనిస్టు పార్టీ పాలిట్‌బ్యూరోవారు నేడు ఒక ప్రకటనలో చెప్పుతున్నారు.

ఈ ప్రకటనలో పాలిట్ బ్యూరోవారు యింకా ఇలా చెప్పుతున్నారు: ఆంధ్రరాష్ట్ర స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకోడంలో నెహ్రూ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఆలస్యం చేయడంవల్ల శ్రీరాములుగారు ఉపవాసం చేయాల్సి వచ్చింది నిర్వివాదమైన తెలుగుప్రాంతాలతో ఆంధ్ర 11 జిల్లాలతోను బళ్లారిజిల్లా యందలి తాలూకాలతోను వెంటనే ఆంధ్ర రాష్ట్రమును యేర్పరచాలని ఆంధ్రులు కోరుతున్నారు వెంటనే ఆంధ్ర రాష్ట్రమును యేర్పరచాలి ఏ లేదీ లోపుగా ఆంధ్రరాష్ట్రమును స్థాపిస్తారో ప్రకటించాలి. తెలంగాణాలను పరిష్కరించడానికి ఒక కమిషన్ను యేర్పరచాలి లేదా మరి ప్రజాస్వామిక పద్ధతిలో నైనా వివాదాలను పరిష్కరించాలి

ప్రధానినెహ్రూకు రాజేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 16: స్టేట్సు కౌన్సిలులో చేసిన ప్రకటన ప్రకారం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తక్షణం చర్యతీసుకోవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు నాయకుడు, మద్రాసు కౌన్సిలు సభ్యుడూ అయిన శ్రీ రాజేశ్వరరావుగారు ప్రధాని నెహ్రూకు నేడొక విజ్ఞప్తిచేశారు

నిర్వివాదప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తక్షణం ఒక అసందిగ్ధ ప్రకటన చేస్తే నేకాని శేషంటే పరిస్థితులు అదుపు మీరిపోగలవనీ, తరువాత ఏవైనా అసందర్భాలు జరిగితే వాటికి కాంగ్రెసు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందనీ రాజేశ్వరరావుగారు ఆ తంతులో తెలియజేశారు.

"నెల్లూరుకలెక్టరుఆఫీసు పైముట్టడి

ఆంధ్రలో పరిస్థితిపై ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

మదరాసు, డిసెంబరు 17 మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆంధ్రజిల్లాలో పరిస్థితినిగురించి క్రింద ప్రకటన చేశారు.

"ఇవ్వాళే ఉదయం నెల్లూరుజిల్లా కలెక్టరు కార్యాలయంపై ఒక ప్రజాసమూహం చుట్టుముట్టి ఆఫీసు మూసివేయ వలసిందని కోరింది ఆఫీసు మూసివేసే విషయంలో కలెక్టరుకు అధికారం ఇవ్వబడింది వీలైనంతవరకు మాత్రం ఆఫీసు పనిచేసేటట్లు 'జాడవలసిందని ప్రభుత్వ కలెక్టరుకు తెలిపేసింది మద్రాసునుంచి మూడు ప్రత్యేక పోలీసు పటాలాలు నెల్లూరుకు పంపబడినవి"

గుంటూరు

గుంటూరులో ఒకమూక రైల్వేస్టేషన్ పైముట్టడి రైల్వే అధికారుల ద్వారా తెలియవచ్చింది కలెక్టరు నివేదిక ఇంకారాలేదు.

రాజమండ్రి

"రాజమండ్రి పరిస్థితి ఏమి బాగాలేదు ప్రజలు స్టేషన్ను చుట్టుముట్టారు కలెక్టరు, పోలీసు సూపర్నింటెండెంటు కాకినాడనుంచి రాజమండ్రికి బయలుదేరారు రాదమండ్రీ స్టేషన్ను తగలపెట్టినట్లు తిరుమలమీ వార్త రాలేదని కొంతమంది విలేకరులు చేసిన ప్రశ్నకు కార్యదర్శి బగులు చెప్పాడు

అనకాపల్లిలో జరిగిన కొట్టాటల్లో ఇద్దరు మరణించారనీ 7 గురు గాయపడ్డారనీ ప్రభుత్వానికి తెలిసింది. నవాబుపాలెం పళ్చేరు గోదావరిజిల్లా నవాబుపాలెంలో కొంతమంది హరిజనులు ధాన్యం లూటీచేయడానికి ప్రయత్నించారనీ, పోలీసులు రాగానే, పారిపోయారనీ కూడా ప్రభుత్వప్రకటన తెలియజేస్తున్నది

విజయవాడ గుంటూర్లలో 144 వ సెక్షన్

జిల్లామేజస్ట్రేట్ల ఉత్తరువులు

విజయవాడ, డిసెంబరు 16 ఈరోజ ఉదయం విజయవాడ స్టేషనులోనూ జరిగిన దాడి ఫలితంగా అయిగురు కంటే ఎక్కువమంది మునిసిపల్ పరిధుల్లో ఎక్కడా సమావేశం కారాదంటూ జిల్లా మేజస్ట్రేటుగారు 144 వ సెక్షన్ అమలు జరిపారు నేటినుంచి రెండు నెలలవరకు ఈ సెక్షన్ అమలులో వుండగలదు

ఈ విధంగా గుంటూరు స్టేషన్‌కు 150 గజాల ప్రాంతంలో 144 వ సెక్షన్ ఆ జిల్లా మేజస్ట్రేట్ చే అమలు జరుపబడినది

వలస ప్రాంతాల పరిపాలనలో జోక్యానికి సమితికి హక్కు

సర్వసభ్యసభ తీర్మానం

న్యూయార్క్, డిసెంబర్ 16 వలసప్రాంతాల పరిపాలనా వ్యవహారాల్లో ఐక్యరాజ్యసమితి జోక్యం కలిగించుకునేందుకు తగిన అధికారాలనుఇవ్వ సమితి సర్వసభ్య సమావేశం నేడు కొన్ని తీర్మానాలను ఆమోదించింది

పాలక దేశాలు వలస ప్రాంతాల్లో జనవాక్య నిర్ధారణజరిపి, ఆ ప్రజలకు ప్రభుత్వ నిర్వహణలో పాలుపంచుకునే హక్కును ఇవ్వవలసిందని ఆ తీర్మానాలు కోరుతున్నవి.

గంటల పంచాంగం

పందన సం॥ మార్గశీర్ష శు॥ ద్వితీయ 1952 సం॥ డిసెంబరు 18 గురువారం
శు॥ ద్వితీయ రా॥ 2-27 పూపా రా॥ 12-48
వర్జ్యం ప॥ 11-28 ల 12-56 కు.
శు॥ తృతీయ డిసెంబరు 19 శుక్రవారం
శు॥ తృతీయ రా॥ 11-46 ఉ॥ పూ॥ రా॥ 10-48
వర్జ్యం ప॥ 8-8 ల 9-31 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యొకనరింద్రుని పరిపాలనయందు ప్రియమగు తన మనంబుని కగి శా
కొరంబుగ నవనీపతులకిని కరాయణము పరమధర్మపథమం తెల్పన్. (మహాభారతము)

పందన సం॥ మార్గశీర్ష శు॥ ద్వితీయ
గురువారం

వికృత చర్యలు

ఒక పవిత్రలక్ష్య సాధనకు ఆమరణ ప్రాయోపవేశం ద్వారా మహత్తర త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుగారు అంతిమక్షణం వరకూ ఒకేఒక విషయాన్ని గురించి మానసికంగా విపరీతమైన ఆందోళన కనబరిచారు ఆంధ్ర ప్రజల శ్రేయస్సుకై తాము సాగిస్తున్న కఠోర తపస్సును సాకుగా తీసుకొని దేశంలో ఎక్కడా ఏవిధమైన దౌర్జన్య చర్యలు చెలరేగకూడదన్నదే ఆ ఆందోళన

కందుచేతనే దీక్షా సమయంలో "దౌర్జన్య చర్యలు జరుగుతున్నట్లు వింటున్నాను అలాంటివి ఎక్కడా ఏమాత్రం జరగకూడదన్నదే నా మతం దురంతాలకు పూనుకుంటే మనం సాధించదలుచుకున్న భవిష్యదాంధ్ర రాష్ట్రానికే నష్టం. ఆంధ్రులు యథాశక్తి అహింసాత్మకంగా తమహక్కు సాధించడానికి యత్నించాలి దౌర్జన్యచర్యలు జరిపేవారిని కనిపెట్టాలి. ప్రజలు ఏమాత్రం మోసపోకూడదు," అని తమను కూడవచ్చినవారికి శ్రీరాములు గారు పదిసార్లు విన్నవించారు.

ధ్యేయం ఎంత పవిత్రమైనదిగా వుండాలో, దాని సాధనకు అనుసరించే మార్గాలు కూడా అంతే పవిత్రంగా వుండాలనే ఉదాత్తసూత్రంపట్ల మహాత్ముని అనుపరుడైన శ్రీరాములుగారి విశ్వాసం ఎంత గాఢమైనదో పై విన్నపం స్పష్టపరుస్తున్నది.

ఆంధ్రదేశంలో ఏర్పడిన ఉద్రిక్తపరిస్థితికి గత వారం రోజులనుంచీ వస్తున్న హర్తాళ్ వార్తలే నిదర్శనం. ఎక్కడికక్కడ ప్రజాసమూహాలు చేరి హర్తాళ్లను అటకాయించడం, రాకపోక సౌకర్యాలను స్తంభింపజేయడం, ప్రయాణీకులను అసౌకర్యపరచడం, ఇంజన్లలోని నీటిని, ఆవిరిని వదలివేయడం, సిగ్నల్ తీగెలను సరికివేయడం మొదలైనవి ఎంత అనుచితమైన పనులో ఊహించవచ్చు.

శ్రీరాములుగారి ఆత్మాహుతి వార్త విన్న పిమ్మట ఆవేశభరితులైనవారు కొందరు విజయవాడలోనూ, నెల్లూరు మొదలైన మరికొన్ని ప్రాంతాలలోనూ సాగించిన విధ్వంసక దర్శనాలు, తత్కారణంగా ఏర్పడిన విషమ ఫలితాలు ఆంధ్రులకు అప్రతిష్ఠ తెచ్చేవేగాని అందుకు భిన్నంగావు.

ముఖ్యంగా విజయవాడలో మంగళవారంనాడు జరిగిన 10 గంటలపాటు అరాచకశక్తులు విజృంభించినవి రైలు సేమన్పై ప్రజాసమూహం దాడిచేసి అపారంగా ఆస్తిని కొల్లకొట్టినట్లు వార్తలు తెల్పుతున్నవి నెల్లూరు, అనకాపల్లి, తాడేపల్లిగూడెం పట్టణాలలో ప్రజాసమూహాలపై ప్రత్యేకంగా పోలీసుకాల్పులే జరిగినవి ఇంకా ఎన్ని చోట్ల ఈ విధంగా పరిస్థితి హద్దు మీరిపోయి విషాదకర సంఘటనలు జరుగుతున్నవో రాకపోక సౌకర్యాల స్తంభనవల్ల పూర్తిగా తెలియడం లేదు.

శ్రీరాములుగారి ఆత్మార్పణకు గాఢ ఆవేదనతో అశ్రుతర్పణం విడవని ఆంధ్రుడు వుండడు వారి మృతి దేశానికి నిస్సందేహంగా విపత్కర సంఘటనే. ఒకమహా విపద్దశ సంభవించినప్పుడు ప్రదర్శించే ఆత్మనిగ్రహంవల్లనే ఏ జాతి విశిష్టతైనా బయటపడుతుందనే విషయం మరువకూడదు.

శ్రీరాములుగారు అకుంఠిత త్యాగదీక్షలో ఆత్మబలిదానం చేశారు. వారు ప్రారంభించిన పవిత్ర ఉద్యమాన్ని వికృత చర్యలద్వారా కళంకపరచడం శుద్ధఅవివేకమనీ, ఏమాత్రం క్షంతవ్యంకాదనీ వివిధ పక్షాలకు చెందిన ఆంధ్రనాయకులు ఐక్యకంఠంతో ఖండిస్తున్నారు. అకృత్యాలవల్ల రాష్ట్రస్థాపనోద్యమానికి ఎంతటి హాని కలుగుతుందో ఇకనైనా గ్రహించడం అవసరం

కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు విజయవాడ బహిరంగసభలో ఈ దౌర్జన్య చర్యలను తీవ్రంగా గర్హించారన్నది గమనార్హమైన విషయం. నాయకులు ఈ చర్యలను ఖండిస్తూ ఏదో ప్రకటనలు చేయడం కంటే అరాచకశక్తులు విజృంభిస్తూన్న ప్రదేశాలకు వెళ్ళి, వికృత చర్యలను అరికట్టడానికి ప్రయత్నించడం అవసరం

రాష్ట్ర నిర్మాణం విషయమై కేంద్ర ప్రభుత్వం అతి త్వరలోనే చర్యలకు ఉపక్రమించదలచినట్లు నిన్న, మొన్న వచ్చిన వార్తలవల్ల స్పష్టపడుతున్నది

అనేకవిధాల ఇది ఆంధ్రులకు కఠినపరీక్షా సమయమే ఆంధ్రులు తమ సహజ శాంతి స్వభావాన్ని ప్రదర్శించి, అరాచకశక్తులకు స్థానంలేకుండాచేసి ప్రశాంతమైన, విద్వేషరహితమైన వాతావరణంలో రాష్ట్రం అవతరించేటట్లు చూడాలి.

"అహింసాత్మక విధానంలో విశ్వాసం వున్నవారు తమకు ఏమీ పట్టనట్లు వూరుకుంటే, హింసావాదులు ఎరిపార్కర దుస్సాధ్యమైన పరిస్థితులు కల్పిస్తారు." అని అమరజీవి పొట్టి శ్రీరాములుగారు ప్రాయోపవేశ ప్రారంభ సమయంలో చేసిన ఉద్బోధ అంతర్యాన్ని నాయకులు, ప్రజలు గమనించి ప్రవర్తించాలి

ప్రకాశంగారి ఎన్నిక దరిఖాస్తు

తీర్పు 22 వ తేదీ

మద్రాసు, డిసెంబరు 17 : హోర్టరు నియోజకవర్గం నుంచి మద్రాసు అసెంబ్లీకి శాసనసభ్యుడైన డాక్టరు ఉడిపి కృష్ణారావుగారి ఎన్నిక చెల్లదేరదని ఒంగుటూరి ప్రకాశం పంతులుగారు దాఖలుచేసిన ఎన్నికాక్షేపణ దరఖాస్తులో మద్రాసు ఎన్నికల న్యాయస్థానంవారు నిన్నటితో ఉభయ పక్షముల వాదములను విని 22 వ తేదీన తీర్పు ఇచ్చుటకు వాయిదా వేశారు

శ్రీ యం. ఎ. మాణిక్యవేలు నాయకర్

మదరాసు, డిసెంబరు 17 : రెవిన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ 18 తేదీనుండి 21 తేదీవరకు దక్షిణాది జిల్లాలలో పర్యటించి 22 తేదీకి తిరిగి వస్తారు.

ముక్కోటి ఆంధ్రుల సంతాపం

(1-వ పేజీ తరువాయి)

వ్యాన జరిగిన, బహిరంగ సమావేశాని కధ్యక్షతవహించిన కర్నూలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాసుల చిన్నతిమ్మయ్యగారు సూచించారు ఆంధ్ర రాష్ట్రోద్యమంలో అసమాన్య త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి నిర్యాణానికి చాలా విచారం ప్రకటిస్తూ వివిధ పార్టీల నాయకులు ఏకమై కొలనులంబనం చేయకుండా ఆంధ్రరాష్ట్రం సాధించాలని శ్రీ తిమ్మయ్యగారు తమ ప్రసంగంలో ఉద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు మొదలయిన వాటిని బహిష్కరించే ఉద్యమం సాగించాలని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. హనుమంతయ్యగారు తమప్రసంగంలో సూచించారు.

శ్రీయుతులు నీలం రామచంద్రయ్య, జిల్లా యువజన సంఘకార్యదర్శి ఎస్. గఫూర్, విద్యార్థినాయకుడు ఎ. రామచంద్రయ్య, జిల్లా హరిజన సేవా సంఘం కార్యదర్శి ఎస్. కె. లింగం, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు పండితుడు బి. వి. సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ మద్రాసునగరవీధులన్నింటా నిమిత్తం లేకుండా నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర మేర్పడడానికి ఆంధ్ర నాయకులందరూ కృషి చెయ్యాలని ఉద్బోధించారు. శ్రీరాములు గారి నిర్యాణానికి సంతాపం తెలుపుతూ దౌర్జన్యాలకు పూనుకోవద్దని ఆంధ్రులకు విజ్ఞప్తిచేస్తూ నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ప్రత్యేక కాంధ్రరాష్ట్ర మేర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేశారు.

శ్రీరాములుగారి పట్ల గౌరవంగా మౌనంగా పళ్ళికుందరు ఒక్కచోట సమావేశపరుపబడ్డారు. శ్రీ రాములుగారి నిర్యాణవార్త ఇక్కడికి తెలియరాగానే పట్టణపౌరులందరూ చాలా దుఃఖించారు. పట్టణమంతటా పూర్తిగా హర్తాళ్ జరిగింది. దుకాణాలు, హోటళ్లు మొదలైన వాటన్నింటని మూసివేశారు

గుంటకల్లు

ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ప్రాయోపవేశం చేస్తూ ఆత్మత్యాగం చేసిన శ్రీపొట్టి శ్రీరాములుగారిపట్ల సంతాపసూచకంగా ఈనెల 16 వ కళ్యాణదుర్గంలో పూర్తిగా హర్తాళ్ జరిగింది. శ్రీరాములుగారిఆత్మకుశాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ పట్టణ పౌరులు తీర్మానాలు చేశారు.

కళ్యాణదుర్గం

శ్రీరాములుగారి నిర్యాణంపట్ల సంతాప సూచకంగా కళ్యాణదుర్గంలో యీనెల 16 వ తేదీన పూర్తిగా హర్తాళ్ జరిగింది. మిల్లులు, హోటళ్ళు సినిమా ప్రదర్శనశాలలు మొదలయినవన్నీ మూసివేయబడినవి వివిధ రాజకీయ పార్టీలవారు ఈ హర్తాళ్ లో పాల్గొన్నారు బస్సులు మామూలు టైము కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరినవి. ఆంధ్రరాష్ట్ర సిద్ధికి శ్రీపొట్టి శ్రీరాములుగారి ఆత్మత్యాగానికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్యవైశ్య యువజనసంఘం తిరుపున ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఒక ప్రకటన చేశారు

బళ్లారి

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణం పట్ల సంతాపసూచకంగా ఈనెల 15 వ ఇక్కడ పూర్తిగా హర్తాళ్ జరిగింది.

రాజమండ్రి

డాక్టరు నాగేశ్వరరావుగారి సూచన సమసరించి రాజమండ్రి పురపాలక సంఘంవారు మున్సిపల్ ఆఫీసులో అత్యవసరంగా సమావేశమై ఆంధ్రరాష్ట్ర సాధనోద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగనిరతిని ప్రశంసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీరాములు గారి పట్ల గౌరవసూచకంగా రఘుపతి రాఘవ రాజారాం అనే కీర్తనను సభ్యులు భజించి, రెండు నిముషాలసేపు మౌనంగా లేచినుంచున్నారు. మున్సిపల్ పాఠశాలలను మిగతా కార్యాలయాలను నేటికి మూసివేయాలనితీర్మానించారు. పట్టణమంతా పూర్తిగా హర్తాళ్ జరిగింది. బ్యాంకులు మొదలయిన కార్యాలయాలు కూడా మూసివేయబడినవి. రైళ్ళేమీ రావడంలేదు. అందుచేత ప్రజలు గోదావరి అవతలి గట్టుకు నడిచి వెళ్ళవలసి వస్తున్నది. గోదావరి బ్రిడ్జిమీద ప్రజలు పడువరాదనే ఉత్తరువు కొన్నేండ్ల నుంచి అమలులోనున్నది. మున్సిపల్ రేడియో నిలయం నుంచి "రఘుపతి రాఘవ రాజారాం" అనే కీర్తన నేడువిడువకుండా ఖండించబడుతున్నది.

అమలాపురం

ఆంధ్రరాష్ట్ర సాధనోద్యమంలో శ్రీపొట్టి శ్రీరాములుగారు నిర్యాణం చెందిన వార్త రేడియోలో వినగానే ఇక్కడి ప్రజలందరు చాలా ఉద్రేకపూరితులయినారు. కోనసీమ సెంటరులు బాంకు మొదలయినవన్నీ వెంటనే మూసివేయబడినవి. శ్రీరాములుగారి నిర్యాణం గురించి శ్రీ కళా వెంకట్రావుగారు లోక ప్రకటన చేస్తూ శ్రీరాములుగారి నిరుపమాన త్యాగానికి తగినట్లుగా ఆంధ్రులు తమ రాష్ట్ర సరిహద్దుల విషయంలో ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చి, ప్రత్యేక కాంధ్ర రాష్ట్రం ఏర్పరచుకొని శ్రీరాములు గారి ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు.

విజయనగరం పౌరుల సంతాపం

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చుతూ వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ విశాఖజిల్లా విజయనగరం ప్రజాసోషలిస్టుపార్టీ వారొక తీర్మానం చేశారు. నగరమంతటా నేడు పూర్తిగా హర్తాళ్ జరిగింది మహారాజా కళాశాల మొదలయినవన్నీ మూసివేయబడినవి. కలకత్తా మెయిలు ఈ వేళ మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడికిరాగా సుమారు 2000 మంది ప్రజలు స్టేషనులచుట్టూ మూగారు. చైర్మన్ డాక్టర్ బి. వి. సంజీవరావు గారు, జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ ప్రజలకు ప్రశాంతిగా వుండమని ఉద్బోధించారు. ప్రజలు పెద్ద వూరేగింపుగా జిల్లా కలెక్టరాఫీసుకు వెళ్ళి శ్రీరాములుగారి నిర్యాణం పట్ల సంతాప సూచకంగా నేటికి ఆఫీసులు మూసివేయమని కోరారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పత్ సంఘ సంచాలకులు శ్రీ గోల్వాల్కర్ ఆంధ్రలో పర్యటించడానికై నేడిక్కడికి రాగా ఈ వార్త తెలిసి హ్యామీ పీతాంకు తన సంతాపం తెలియజేసి ఆంధ్రలో తన పర్యటన రద్దు చేసుకొన్నారు.

శ్రీకాకుళం

శ్రీరాములు గారి నిర్యాణం పట్ల సంతాప సూచకంగా నేడిక్కడ పూర్తిగా హర్తాళ్ జరిగింది. అనుదాలవలస, టెక్కలి, నరసన్నపేటలలోకూడా హర్తాళ్ జరిగింది సుమారు రెండువేలమంది ఆవేశంతో స్టేషనువద్ద మూగి జనతా ఎక్స్ప్రెసును మరొక్క క్షణంచిని ఆపివేశారు. రైలుపెట్టెలను విడదీశారు స్టేషనులోని లైట్లు మొదలయినవాటిని పాడుచేశారు కళాశాలలు, పాఠశాలలు మూసివేయబడినవి.

విద్యార్థులు ప్రశాంతంగా ఊరేగింపు జరుపుతుండగా కస్తూరి వెంకటేశ్వరరావుఅనే పధ్నాలుగేండ్ల విద్యార్థి మీదుగా బస్సు వెళ్లడంవల్ల మరణించాడు. అతని శవాన్ని పరీక్ష చెయ్యకుండా తమ కివ్వవలసిందిగా ప్రజలు కోరారు.

శ్రీరాములు గారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ స్థానిక న్యాయవాదుల సంఘం వారు తీర్మానం చేశారు. మద్రాసు శాసనసభ కాన్సిలు సభ్యులు శ్రీ పులిలైల పీతారామయ్యగారు తమపదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకాశం పంతులుగారికి తంతిద్వారా తెలియచేశారు సాయంకాలం శ్రీ సీతారామయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీరాములుగారి అభిమతం ప్రకారం రాష్ట్రం సాధించడానికి కార్యక్రమం నిర్ణయించవలసిందిగా జాయకులను అభ్యర్థిస్తూ తీర్మానం చేయబడ్డది. 17వ తేదీన హర్తాళ్ జరపడానికి విద్యార్థులు నిశ్చయించుకున్నారు.

కాకినాడ

ఆంధ్రరాష్ట్రోద్యమంలో శ్రీ పొట్టి శ్రీరాములుగారు నిర్యాణం చెందారన్నవార్త ఇక్కడి ప్రజలకు తెలియరాగానే నేడు సంతాప సూచకంగా హర్తాళ్ జరిగింది. అనుదాలవలస, టెక్కలి, నరసన్నపేటలలోకూడా హర్తాళ్ జరిగింది సుమారు రెండువేలమంది ఆవేశంతో స్టేషనువద్ద మూగి జనతా ఎక్స్ప్రెసును మరొక్క క్షణంచిని ఆపివేశారు. రైలుపెట్టెలను విడదీశారు స్టేషనులోని లైట్లు మొదలయినవాటిని పాడుచేశారు కళాశాలలు, పాఠశాలలు మూసివేయబడినవి.

విద్యార్థులు ప్రశాంతంగా ఊరేగింపు జరుపుతుండగా కస్తూరి వెంకటేశ్వరరావుఅనే పధ్నాలుగేండ్ల విద్యార్థి మీదుగా బస్సు వెళ్లడంవల్ల మరణించాడు. అతని శవాన్ని పరీక్ష చెయ్యకుండా తమ కివ్వవలసిందిగా ప్రజలు కోరారు.

శ్రీరాములు గారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ స్థానిక న్యాయవాదుల సంఘం వారు తీర్మానం చేశారు. మద్రాసు శాసనసభ కాన్సిలు సభ్యులు శ్రీ పులిలైల పీతారామయ్యగారు తమపదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకాశం పంతులుగారికి తంతిద్వారా తెలియచేశారు సాయంకాలం శ్రీ సీతారామయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీరాములుగారి అభిమతం ప్రకారం రాష్ట్రం సాధించడానికి కార్యక్రమం నిర్ణయించవలసిందిగా జాయకులను అభ్యర్థిస్తూ తీర్మానం చేయబడ్డది. 17వ తేదీన హర్తాళ్ జరపడానికి విద్యార్థులు నిశ్చయించుకున్నారు.

కొత్తగూడెంలో

శ్రీ పొట్టి శ్రీరాములుగారు నిర్యాణం చెందారన్న వార్త తెలియగానే ఆలయ పట్ల గల భక్తిగౌరవాల చిహ్నంగా సింగరేణి కాలరీలలో పనిచేసే సుమారు 14,000 మంది కార్మికులు బయటికి వచ్చేశారు. ఈ విధంగా కర్మాగారం నుంచి పనివారలు బయటికి రావడాన్ని అధికారులు అక్రమపక్షంగా పరిగణించబూనడం లేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తరువాత జరిగిన బహిరంగసభలలో ఆంధ్రరాష్ట్ర సమస్యపట్ల ప్రభుత్వం వైఖరినీ, రాజాజీనిర్లక్ష్యవైఖరినీ తీవ్రంగా విమర్శిస్తూ తీర్మానాలు చేయబడినవి నిర్వివాదప్రాంతాలలో తక్షణంఆంధ్రరాష్ట్ర మేర్పడడానికి ఇప్పుడుఆంధ్రులందరు ఉద్యమం సాగించి, ఆ ఆశయం సిద్ధించిన తరువాత, విశాలాంధ్ర స్థాపనకు కృషి చెయ్యాలని తీర్మానాలు చేయబడినవి. శ్రీరాములుగారిపట్ల సంతాప సూచకంగా పట్టణమంతా హర్తాళ్ జరిగింది. పరిస్థితులింతవిషమంగా పరిణమించేవరకూ ప్రభుత్వం మిన్నకున్నందుకు తీవ్రంగా విమర్శలు జరిగినవి.

బరంపురం ప్రజల సంతాపం

శ్రీ జన్నెల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన బరంపురం ప్రజలు ఈ వేళ సాయంకాలం సమావేశమయి ఆంధ్రరాష్ట్ర సాధనకై అనన్యమైన ఆత్మత్యాగంచేసిన శ్రీరాములుగారిపట్ల సంతాపం ప్రకటించారు. ఆంధ్రరాష్ట్రమునుపట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని తీవ్రంగా నిరసించి వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేశారు. కళ్ళికోట కాలేజికి చెందిన తెలుగు విద్యార్థి సంఘం వారు బహిరంగసభ జరిపి శ్రీరాములు గారి నిర్యాణానికి తమసంతాపం వెలిబుచ్చారు. బరంపురం తెలుగు విద్యార్థులు పమ్మెచేశారు. హర్తాళ్ కూడా జరిగింది.

కొల్లూరులో హర్తాళ్

శ్రీరాములుగారి నిర్యాణంపట్ల సంతాప సూచకంగా పూర్తిగా యీవేళ హర్తాళ్ జరిగింది బస్సులు మొదలైనవి ఆపివేయబడినవి.

విద్యార్థులు పమ్మెచేసి ఆంధ్రరాష్ట్ర నినాదాలతో పెద్ద వూరేగింపు జరిపారు. వివిధ పార్టీలకు చెందిన విద్యార్థులు ఏర్పాటుచేసిన సభలలో వెంటనే ప్రత్యేకాంధ్రరాష్ట్ర మేర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేయబడినవి

నిడదవోలు

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణవార్త ఇక్కడికి తెలియరాగానే యీ పట్టణమంతా నేడు సంతాప సూచకంగా హర్తాళ్ జరిగింది రాకపోకలు కుపయోగపడే రైళ్ళు బస్సులు మొదలయినవన్నీ నిలిపివేయబడినవి. సుమారు రెండువేలమంది ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు మొదలయిన వాటివద్ద పికెటింగ్ చేస్తున్నారు.

దక్షిణ భారత దేశానికి పంపిందబడడానికై సిద్ధంగావున్న 80 ధాన్యం వాగన్లు అటకాయించబడినవి. ఒక వాగను బద్దలుకొట్టబడ్డది. అంతలో పాయింటు పోలీసు దళంవారువచ్చి స్టేషనుకు, పోస్టాఫీసు మొదలయిన వాటివద్ద కాపలా కాస్తున్నారు. దక్షిణ భారతానికి తిండిగింజలు ఎగుమతి చేయబడ్డని ప్రజలు పికెటింగ్ చేస్తున్నారు.

ఇటు తిరిగివెళ్ళడానికి గాని, అటు తాము వెళ్ళవలసిన గమ్యస్థానానికి వెళ్లడానికి గాని రైళ్లు మొదలయిన వేమీ లభించనందువల్ల చింతిబిడ్డతో కొంతమంది ప్రయాణీకులు చాలా ఇబ్బందిపడుతున్నారు. హోటళ్ళు, సోడా షాపులు కూడా మూసివేయబడినవి. సుబ్రహ్మణ్యం-ఆజీజ్ రైస్ మిల్లువారు ఆ విధంగా బాధపడుతున్న ప్రయాణీకులకు భోజనం పెట్టారు.

గుడివాడలో

శ్రీరాములుగారి నిర్యాణం పట్లసానుభూతి సూచకంగా స్థానిక కళాశాలలు స్కూళ్ళలోని విద్యార్థులు నేడు పమ్మెచేసి వల్లజెండాలతో పెద్దవూరేగింపు జరిపారు. ఆ తరువాత కళాశాలలో పాఠశాలలో, డిస్ట్రిక్ట్ కోర్టు, సబ్ డివిజనల్ మేజస్టేట్ కోర్టు మొదలయిన వాటి వద్దకు వెళ్ళి నేడు వాటిని మూసివేయవలసిందిగా పికెటింగ్ చేశారు

స్థానిక న్యాయవాదుల సంఘం వారు సమావేశమై శ్రీరాములుగారి మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేసి కోర్టుల విచారణను బాయికాట్ చేయమని న్యాయమూర్తులను అభ్యర్థించారు. రాకపోకలు బందయి పోయినవి. సాయంకాలం ఏడుగంటలవరకు టెలిగ్రాఫ్ టెలిఫోన్ కార్యాలయాలు కూడా పని చెయ్యలేదు.

స్థానిక మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు కూడా సమావేశం జరిపి సంతాప తీర్మానం చేశారు. ఆంధ్రుల చిరకాల వాంఛితం ఈడేర్చవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేశారు.

తరువాత ప్రజలు స్టేషనుకు వెళ్ళి వాగన్ల నీళ్ళు పూడదీశారు. బందరు నుంచి వచ్చిన గూడ్సుబండిని ఆపివేశారు ఇక్కడినుంచి విజయవాడకు బయలుదేరిన పాసింజరును నిడమానూరు వద్ద ఆపివేశారు. ఆపాసింజరు ఇంజను నీళ్ళకోసం గుడివాడకు తిరిగిరాగా దాన్ని అక్కడ అటకాయించారు 15 సాయంకాలం అయిదున్నరకు ఇక్కడికి రావలసిన పాసింజరు రాత్రి పదిగంటలవరకు ఇక్కడికి వచ్చింది అతరువాతి అపలు రైళ్లేయిక్కడికి రాలేదు.

బస్సులు జట్కాలు మొదలయినవి కూడా ఆగిపోయినవి. హైస్కూలులో వివిధపార్టీల ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో శ్రీయుతులు పొట్టి చలపతిరావుగారు శ్రీపొట్టి శ్రీరాములుగారి జీవిత చరిత్ర వివరించారు శ్రీపొట్టి శ్రీరాములుగారి ఆత్మశాంతికై దైవప్రార్థన జరిపారు

31 బస్సులలో, పల్లజండాలతో, "శ్రీ పొట్టి శ్రీరాములు జోహార్ ఆంధ్రరాష్ట్రం కావాలి, రాజాజీ ప్రభుత్వం వధించాలి" అనే నినాదాలతో ప్రజలు పట్టణమంతా వూరేగింపుజరిపారు సినిమాలుకూడా మూసివేశారు. ఇంతవరకు పరిస్థితులు ప్రశాంతంగా వున్నవి.

కడపలో హర్తాళ్

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాప సూచకంగా కడపలో నేడు హర్తాళ్ జరిగింది. గవర్నమెంటార్ట్స్ కాలేజి విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు తనపార్టీ కార్యక్రమం ప్రకారం కృషి జరిగినట్లయితే సర్వాంధ్ర రాష్ట్రసిద్ధికి ఏ త్యాగమయినా చెయ్యడానికి సిద్ధంగా వున్నానని ప్రజాపార్టీ శాసనసభ్యుడు శ్రీ నై. అదినారాయణరెడ్డిగారు ఈ వేళ ఇక్కడ జరిగిన సంతాపసభలో ప్రకటించారు. ఆఖరుకు శాసనసభలో తన సభ్యత్వానికి రాజీనామాకూడా యివ్వడానికి సిద్ధంగా వున్నానని శ్రీ రెడ్డిగారన్నారు. మద్రాసు శాసనసభ్యులు శ్రీ వి. వెంకటేశ్వర్లుగారుకూడా ఆదేవిదంగా ప్రకటిస్తూ ఆంధ్రరాష్ట్రానికి రాయలసీమ వాసులు వ్యతిరేకంగా వున్నారనడం శుద్ధ పొరపాటనీ, ఈ సమస్యను ఇంకా కొంతకాలం పాటు పరిష్కరించకుండా వాయిదా వెయ్యడానికే ప్రధాని నెహ్రూ ఆభిధానం అంటున్నారని విమర్శించారు ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాపం తెలుపుతూ, తీర్మానం చేశారు ఆంధ్రరాష్ట్ర సిద్ధికి కృషి చేయగలమని సభలో ప్రజలు ప్రతిజ్ఞ పూనారు.

తిరుపతి విద్యార్థుల శ్రద్ధాంజలి

శ్రీ పొట్టి శ్రీరాములు గారి నిర్యాణానికి సంతాప సూచకంగా తిరుపతి వేంకటేశ్వర కళాశాలలో ని ఆంధ్ర పారస్వత సంఘంవారు సభ జరిపి, ఆంధ్ర రాష్ట్రోద్యమంలో అసువులు బాసిన శ్రీరాములుగారి ఆత్మకు శాంతి ప్రసాదించవలసిందిగా శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థిస్తూ తీర్మానం చేశారు.

స్థానిక ప్రాచ్య కళాశాల విద్యార్థులు నేడు పమ్మె చేశారు. ఈ సందర్భంలో జరిగిన సంతాప సభకు శ్రీ పి. వి. రామానుజస్వామిగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు అయాచితుల పానుమచ్చా శ్రీ, పచ్చిదానందం గారలు శ్రీరాములుగారి నిరాడంబర జీవితం సేవా తత్పరతలను గురించి వారి ఆశయమైన ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకు తెలుగువారికైనా సమైక్యంగా కృషి చెయ్యాలని ఉద్బోధించారు.

కదిరిలో హర్తాళ్

ప్రత్యేకాంధ్రరాష్ట్ర సాధనకై ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల భక్తి గౌరవాల చిహ్నంగా ఈ వూళ్లో హర్తాళ్ జరిగింది శ్రీరాములుగారి ఆత్మశాంతికై ప్రార్థనలు జరిగినవి. వెంటనే ప్రత్యేకాంధ్ర రాష్ట్ర యేర్పరచవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేశారు.

అదోనిలో హర్తాళ్

ఈ 16 వ తేదీ వుదయం శ్రీరాములు గారి నిర్యాణవార్త ఈ పట్టణమంతా వ్యాపించింది. శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాప సూచకంగా చైర్మన్ శ్రీ ఆర్. సుబ్బయ్యగారు పాఠశాలలన్నింటికి నేడు సెలవు ఇచ్చారు.

రాయచోటిలో హర్తాళ్

స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్య వైశ్యసంఘంవారు అత్యవసరంగా సమావేశమై ఆంధ్రరాష్ట్రోద్యమంలో ఆహుతియైన శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికిసంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు. శ్రీరాములుగారి ఆత్మశాంతికై పూజలు జరిగినవి. పట్టణమంతా హర్తాళ్ జరిగింది.

హైదరాబాద్ సభ

హైదరాబాదు డిసెంబరు 16 : శ్రీరాములుగారి మరణానికి విచారం వెల్లడించుటకై నేడిక్కడ ఒక బహిరంగ సభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసమై ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములుగారికి జోహార్లు అర్పిస్తూ, కమ్యూనిస్టువాయకుడు రావివారాయణరెడ్డిగారు ఉపాదించిన సంతాపతీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. క్రమశిక్షణాలాంధ్ర స్థాపనకుఅందరూ ఆత్మశక్తిని చేసి పాటుపడవలెనని కూడ ఆ తీర్మానంలో కోరబడింది

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తాము తక్షణం చర్యలు తీసుకొంటాయనీ, ఈ విషయమై మద్రాసు ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు అప్పటికే సాగుతున్నాయనీ కూడ ఉద్ఘాటిస్తూ పార్లమెంటుల

స్నానపు సబ్బులు, బట్టల సబ్బులు, ఫినాయిల్, పికాలు, ఫ్రెంచి పౌడర్, బ్రూట్ స్క్వాష్, సుగంధ వస్తువులు వగైరాలకు డిస్ట్రిక్టు స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు:- Techno, P.O. Box No. 74, Calicut.

సెంట్రల్ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

మెకానికల్ & ఎలెక్ట్రికల్ డిపార్టుమెంట్లకు గ్రేడ్ అవరెంటీసులను రిక్రూట్ చేయుట.

సెంట్రల్ రైల్వే శాఖకు-దిగువ వివరించినప్రకారం మెకానికల్ డిపార్టుమెంటు గ్రేడ్ అవరెంటీస్ కాలిలు 228 కిన్నీ, ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు గ్రేడ్ అవరెంటీస్ కాలిలు 20 కిన్నీ దరఖాస్తులు కోరబడుచున్నవి.

మెకానికల్ డిపార్టుమెంటు

లోకోమోటివ్ వర్కుషాపు, పెరెల్.	52
కారేజ్ & వాగన్ వర్కుషాపు మతుంగ	78
కారేజ్ & వాగన్ వర్కుషాపు, దూస్సీ	46
లోకో & కారేజ్ & వాగన్ వర్కుషాపు. లాలాగూడా.	35
లోకో రన్నింగ్ షెడ్. భూసవాల్.	3
లోకో రన్నింగు షెడ్, దూస్సీ.	10
లోకో రన్నింగు షెడ్. దొండ్.	3
లోకో రన్నింగు షెడ్. జబల్‌పూరు.	3
మొత్తము	228

ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు.

బొంబాయి డివిజన్.	9
దొండ్ పవర్ హౌస్.	1
భూసవాల్ పవర్ హౌస్.	2
దూస్సీ పవర్ హౌస్.	1
క్రెయిన్ లైటింగు సెక్షన్. దూస్సీ	7
మొత్తము	20

2: విద్యార్హతలు: దరఖాస్తుదార్లు

(1) మెట్రిక్యులేషన్.

(2) సీనియర్ కేంబ్రిడ్జి.

(3) సెకండరీ స్కూలు సర్టిఫికేటు పరీక్ష క్లాసులకు క్రింద నున్న రెండు తరగతులవరకు గాని. లేక ఆ విద్యకు సమానమైన క్లాసులు గాని చదివి పరీక్షలు అయి యుండెను. పై కాలిలకు అర్హులగుదురు.

3. వయస్సు పరిమితి.

1-1-1953 తేదిన దరఖాస్తుదార్లు 16, 18సంలల మధ్య నుండవలెను.

4 అపరెంటిస్‌షిప్ కాలపరిమితి.

అపరెంటిస్‌షిప్ కాలపరిమితి 5 సంలు

5. ఉపకార వేతనములు Stipends

ఎన్నుకొనబడిన దరఖాస్తుదారులు పనిలో చేరగానే రు. 35-1-39 గ్రేడులో ఉపకార వేతనము పొందగలరు. ఈ వేతనముతో కూడా అప్పటికప్పుడు అమలులో వున్న కేంద్ర ప్రకారము కరువు భత్తెములున్నూ పొందగలరు. ప్రస్తుతము అమలులో వున్న కరువు భత్తెము రేటు నెలకు రు.40/-

6. శరీర పరిమాణములు.

దరఖాస్తుదార్లు సాధారణముగా ఆరోగ్య వంతులుగా వుండవలెను. కంటిచూపు విషయములో దిగువ నిబంధనలు సంతృప్తి పరుచవలెను.

(ఎ) గ్లాసులులేకుండా లాంబ్డా స్నెల్ రింగులలో ఒక్కొక్కకన్ను వేరుగా పరీక్షింపబడిన 6/6 దూరపు చూపు వుండవలెను.

(బి) గ్లాసులు లేకుండా స్నెలెన్సు రీడింగు పైపులో ఒక్కొక కన్ను వేరుగా పరీక్షించినచో దగ్గర చూపు 0.5 వుండవలెను.

(సి) ఒక్కొక కంటిలో కనుబరు దూరపు చూపు ఒక్కయోపీటర్‌కుపైన ఉండరాదు.

7. దరఖాస్తుచేయు విధానము

దిగువ వివరములతోను, దరఖాస్తుదారుని స్వంత దస్తూరితోను. దరఖాస్తులు పంపవలెను.

(ఎ) క్రమమైన వుట్టినతేది.

(బి) విద్యార్హతలు.

(సి) ప్రస్తుతం చేయువని, అడ్రసు.

దరఖాస్తుపెంట అపెన్డుకాబడిన స్కూలు సర్టిఫికేట్లు. వుట్టినతేదీగల సర్టిఫికేట్లు పంపవలెను. ఒరిజినల్ సర్టిఫికేట్లు ఎంపకూడదు. పంపినవి వాటి భద్రపరచుచు జవాబుదారి అడ్మిన్‌స్ట్రేషనువారు వహించరు. ఉద్యోగములో చేరదలచిన ప్రదేశముమీద దరఖాస్తులు దిగువ అడ్రసులలో యేదో ఒక ఆఫీసరుకు 10-1-1953 తేదికి తరువాత చేరకుండునట్లు పంపవలెను. ఈ ప్రకటన ననుసరించి దరఖాస్తు చేయదలచినవారు యేదో ఒకఉద్యోగమునకే దరఖాస్తుపంపాలి

పనిచేయవలసిన ప్రదేశము	దరఖాస్తు పంపవలసినఅధికారి
మెకానికల్ డిపార్టుమెంటు	
లోకోమోటివు వర్కుషాపు. పెరెల్.	ది వర్క్సు మేనేజరు, సెంట్రల్ రైల్వే. పెరెల్. బొంబాయి 12.
కారేజ్ అండ్ వాగన్ వర్కుషాపు. మతుంగ.	ది వర్క్సు మేనేజరు, సెంట్రల్ రైల్వే. మతుంగ. బొంబాయి 19
కారేజ్ అండ్ వాగన్ వర్కుషాపు. దూస్సీ.	ది వర్క్సు మేనేజరు, సెంట్రల్ రైల్వే. దూస్సీ.
లోకో అండ్ కారేజ్ అండ్ వాగన్ వర్కుషాపు. లాలాగూడా.	ది వర్క్సు మేనేజరు, సెంట్రల్ రైల్వే. లాలాగూడా, హైదరాబాదు(దక్కన్)
లోకో రన్నింగు షెడ్. భూసవాల్.	ది డివిజనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు, సెంట్రల్ రైల్వే. భూసవాల్.
లోకో రన్నింగ్ షెడ్. దూస్సీ.	డిటో దూస్సీ
లోకో రన్నింగ్ షెడ్. దోండ్.	డిటో పోలాపూరు.
లోకో రన్నింగ్ షెడ్. జబల్‌పూరు.	డిటో జబల్‌పూరు.
ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు.	
బొంబాయి డివిజన్, పవర్ హౌసెస్. దోండ్. భూసావాల్ & దూస్సీ & క్రెయిన్ లైటింగు సెక్షను. దూస్సీ.	ఎలెక్ట్రికల్ ఇంజనీరు, సెంట్రల్ రైల్వే. బొంబాయి. వి టి.

నిర్ణయించిన తేదికి దిరిమిలా వచ్చిన దరఖాస్తులు ఆలోచింపబడవు.

కి ఇన్‌టర్వ్యూకు గాని, పెన్డుగాని పిలువబడిన దరఖాస్తుదార్లు వారి స్వంత ఖర్చులతో రావలెను.

రాష్ట్రంలో అశాంత పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

పోలీసులు తుపాకులు పేల్చారు. ఫలితంగా శ్రీరాములు అనే అతను పెంట పేలక్కడనే చనిపోయాడు. పదిమంది గాయపడ్డారు. అనుపత్రికి తీసుకుని వెడుతూవుండగా దారిలో గురుస్వామి (పూరగాయలవ్యాపారి) ఎతిరాజు (విద్యార్థి) అనేవారిద్దరూ చనిపోయారు.

ఇది జరిగిం తరువాత ప్రజలు, పోలీసులు రైలుస్టేషను వద్దకు వచ్చారు. అక్కడ మళ్ళీ గలభా జరిగింది. పోలీసులు ఉద్రిక్త ప్రజాసమూహములమీద టియర్ గ్యాసు ప్రయోగించారు. దాని వల్ల ఏమీ ప్రయోజనం లేకపోవడంవల్ల తిరిగి పోలీసులు మూడు రౌండ్లు పేల్చారు. చాలామందికి గాయాలుతగిలాయి. ప్రదర్శకు లంతటితో చెదిరిపోయారు. ఈమాటు గాయపడ్డవారిని ఆసుపత్రిలో చేర్చారు. అందులో పుత్తూరు నాగేశ్వరరావు అనే అతను రాత్రి చనిపోయాడు. గాయపడ్డవారిని ఆసుపత్రివద్ద శ్రీ జి. సి. కొండయ్య (ఎం. ఎల్. ఎ.), పరుచూరి సుబ్రహ్మణ్యం, ఇస్మాయిల్, వెన్నెలకంటి రాఘవయ్యగార్లు చూశారు.

గాయపడ్డవారిలో కొందరి పేర్లు. (1) షేక్ అహమ్మద్, (2) షేక్ మహమ్మదు (రైల్వే పాయింటుమన్) (8) కె. నాగలాజీ. (బి. యస్. సి. విద్యార్థి) (4) మోహన్ (ఫిల్టుఫారం విద్యార్థి) (5) వెంకయ్య (దామవరపాడుకు నివాసి) (6) సభాపతి త్రిని వాసులు (సైకిల్ మర్చంటు) (7) వి. సుబ్బమ్మ (ఏకేండ్ల బాలిక) (8) మహమ్మదు సాహెబ్ (కాపీమనిషి) (9) సుందరం (10) ఎం. వెంకటేశ్వర్లు (ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థి) (11) చుండూరు శేషాచలం (క్లాత్ మర్చంట్) (12) యం. పరపయ్య (కడప) (13) రంగనాథం (తిరుపతి) ఇంకా పేర్లు తెలియని మరో ముగ్గురు ప్రదర్శకులు గాయపడ్డారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు, 4 గురు పోలీసులు, 6 గార్డు ఫైర్ మన్‌లుకూడా గాయపడ్డారు.

నిన్నటిరోజల్లా పట్టణ వీధుల్లో "రాజాజీ ప్రభుత్వం వర్ధిల్లాలి" అంటూ గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రదర్శనలు జరిపారు. మూడుచోట్ల బహిరంగసభలు జరిగాయి. ఆంధ్రపక్షులు అసెంబ్లీలో తమ ప్రభ్యత్వానికి రాజీనామా యివ్వాలని తీర్మానించారు. శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ తీవ్ర సంతాపాన్ని వెల్లడిచేశారు. యివ్వాళ కూడా హర్తాలు జరుగుతోంది.

దుకాణాలు, మంగలిషాపులు, కాఫీ హోటళ్లు, అన్నీ పూర్తిగా మూసేశారు. హిందువులు, ముస్లిములు అనే భేదం లేకుండా అందరూ పూర్తి హర్తాలు చేశారు. వీధుల్లో ఆంధ్రరాష్ట్ర నినాదాలు చేసుకుంటూ ప్రజలు ప్రదర్శనలు జరుపుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలవద్ద శాంతియుతంగా పికెటింగు చేస్తున్నారు. కలెక్టరు ఆఫీసు మూసివేయాలంటూ ఆ ఆఫీసు ఎదుట ఒక బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. స్థానిక హైస్కూలు, కళాశాల, జనవరి 26 తేదీవరకు మూసేశారు. పరీక్షలు వాయిదా వేశారు. రాజాజీ ఫోటోలు నిన్న పూర్తిగింపులో దారి పొడుగునా తగలబెట్టారు.

అనకాపల్లిలో కాల్పులు

అనకాపల్లి డిసెంబరు 17 : శ్రీపొట్టి శ్రీరాములుగారి నిర్యాణవార్త యిక్కడ వ్యాపించగానే గతిరాత్రి జనం బ్రహ్మాండమైన ప్రదర్శనం జరిపారు. రైల్వేకాలనీలను జనం తగల బెట్టగా పోలీసులు అనకాపల్లి తాలూకా మేజిస్ట్రేటు పుత్తర్యపై తుపాకులు పేల్చారు. 5 గురుచనిపోయారు ఏడుగురు గాయపడ్డారు. పరపీపట్నం అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు యిక్కడ మకాం చేస్తున్నారు.

గాయపడ్డవారిని విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రికి తీసుకొచ్చారు.

తాడేపల్లిగూడెంలో కాల్పులు

తాడేపల్లిగూడెం డిసెంబరు 17 : శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణవార్త నిన్న తెలియగానే యిక్కడ జనం ఆవేశంతో వెళ్లి రైలుస్టేషన్‌లో వున్న ఏడు గూడ్సుబాగన్ల నుంచి బియ్యం బస్తాలులూటీచేయడం మొదలెట్టారు. ఈ గలభా ఆపటానికి వచ్చిన పోలీసులపై రాళ్ల వర్షం కురిపించారు. పోలీసులు పెంటనే తుపాకులు పేల్చగా 6 గురు గాయపడ్డారు. అంతటితో ప్రదర్శకులు చెదిరిపోయారు.

రాజమండ్రిలో పోలీసుల కాల్పులు

విజయవాడ, డిసెంబరు 17 : నేటి వుదయం రాజమండ్రిలో వేలకొద్దీ ప్రజలు ప్రదర్శన జరుపుతూ కొంతసేపు యావత్తు పరిపాలనను స్తంభింపచేశారు. అంతేకాకజిల్లా మేజిస్ట్రేటును, పోలీసు సూపరింటెండెంటును, యితరవుద్యోగులను కొందర్ని రైల్వే స్టేషను మాస్టరు గదిలో పెట్టి తాళం వేశారు.

ప్రదర్శకులు యింతకుముందుగా గోదావరి వంతెనమీద వున్న రైలు పట్టాలను తొలగించ ప్రయత్నించగా పోలీసులు కాల్పులు జరిపారు. అయినప్పటికిని జనం చెదిరిపోవ నిరాకరించారు. పరిస్థితి చాలా వుద్రిక్తంగా వుందని తెలుస్తున్నది. టెలిఫోను సంబంధాలన్నీ చెడిపోయనందువల్ల వివరాలు తెలియలేదు.

ఏలూరులో గూడ టెలిఫోను సంబంధాలు తెగిపోయే వున్నాయి. ప్రదర్శకులు పట్టణం అంతటా పంచరిస్తున్నట్టు తెలుస్తున్నది. (పి. టి. ఐ)

సూళ్లూరుపేట వద్ద రైలు నిలిపివేత

సూళ్లూరుపేట, డిసెంబరు 17 :ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణవార్త తెలియగనే యిక్కడ నిన్న పూర్తి హర్తాలు జరిగింది ప్రదర్శకులు వల్లకాండాలు పుచ్చుకొని నినాదాలు చేసుకుంటూ రైలుస్టేషను వద్దకు వెళ్ళి కాం. 29 బెజవాడప్యాసింజరును ఆపుజేశారు. అందుచేత రైలు తిరిగి మద్రాసుకు వచ్చేసింది. సాయంత్రం శ్రీ యం. సి. రాజాగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి మరణంపట్ల తమ విచారాన్ని తెలియబరుస్తూ ఒక తీర్మానం చేశారు. ప్రస్తుత పరిస్థితులను గుర్తించి, ఆంధ్ర తమిళ నాయకులు మద్రాసు విషయమై ఒక అంగీకారానికి రావాలని పలువురు ఉపన్యసించారు.

గుంటూరు రైలు స్టేషనుపై దాడి

గుంటూరు డిసెంబరు 17 : శ్రీపొట్టి శ్రీరాములుగారి మరణవార్త తెలియగనే నిన్నటిదినం నగరంలో సంచలనం బయలుదేరింది. పగల్లా ప్రశాంతంగానే గడిచింది. పూర్తిహర్తాలు జరిగింది. సాయంత్రం వివిధ పార్టీలవారు కలిసి మున్సిపలు చెయిర్మను శ్రీని. హనుమయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపారు. శ్రీపొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ సంతాపం ప్రకటిస్తూ ప్రజలు శాంతియుతంగా పోరాటం జరపాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై చర్యలు తీసుకోవాలనీ కోరుతూ సభలో తీర్మానించారు.

సభానంతరం రాత్రి 9 గంటలకు కొందరు ప్రజలు వుద్రేకంతో వెళ్లి రైలు స్టేషనుపై దాడిచేశారు. బుకింగు ఆఫీసు,పార్సెలు ఆఫీసు ఫలహారశాలల్లో చొరబడి సామగ్రినంతా ధ్వంసంచేసేరు. కిటికీలఅద్దాలు పగలగొట్టారు. మాడిరన్ కఫేవారి పండ్ల దుకాణం లూటీ చేశారు.

ఈవార్త అందగానే జిల్లా కలెక్టరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు రిజర్వు పోలీసులతో అక్కడకొచ్చి వచ్చజెప్పి ప్రజలను శాంతిపరిచారు. కాని కొందరు డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటు కారుమాత్రం నాశనం చేశారు. రాళ్లు విసరడంచేత పదిమంది కాన్‌స్టబుల్స్‌కు గాయాలు తగిలాయి. అరండలు పేటలో కూడా కొందరు ప్రజలు పోలీసు స్టేషనుపై రాళ్లుదువ్వారు పట్టణమంతా పోలీసువాసు తిరుగుతూ ప్రజలను శాంతంగా వుండవలసిందిగా హెచ్చరిస్తున్నాయి.

ఇక్కడనుంచి బెజవాడ వైపు వంబూరువరకు, గుంతకల్లు వైపు వరప్రరావు పేటవరకు మాత్రమే టెలిగ్రాపు టెలిఫోన్ సౌకర్యాలున్నాయి రైళ్లన్నీ నిలబడి పోయాయి.

విజయవాడ పరిస్థితి

విజయవాడ, డిసెంబరు 17 . నిన్న దాదాపు 8 గంటలు నగరం యావత్తూ ప్రజా సమూహం 'పాలనా'లో వుంది నిన్నటి అల్లరులలో తారతమ్య భేదం లేకుండా, చిన్నా పెద్దా అనే విచక్షణ లేకుండా, ఆడ, మగ అనే తేడా లేకుండా అన్ని తరగతుల వారూ పాల్గొన్నట్లు తెలుస్తుంది.

ఎవరికి అందినది వారు ఎత్తుకు పోవడమే కన్పించింది కొందరు రైలు ప్రయాణీకులు కూడా చేజిక్కిన వాట్ని తెరవేసినట్లు ఇక్కడ ఆగిపోయిన ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను సోదా చేయగా తెలిసింది. పోయిన సామాను చాలాభాగం దొరికినట్లు తెలుస్తున్నది. అధికారులు నగరంలో ఇంటింటినీ సోదా చేస్తున్నారు. బీడా, బక్కాఉసోదాలు ప్రారంభించారు గానే "లూటీ ఆస్తిని" కాలువల్లో పారవేస్తున్నారు.

ఆహార ధాన్యాలను పట్టుకు పోవడానికి సంచులు గానీ, కండువాలు గానీ లేని వారు కొందరు తోడుక్కున్న పైజామలనువిప్పి మూటకట్టి పోసుకుపోవడం జరిగింది. ఒక స్త్రీ ఏమీ తోచక కట్టుకున్న చీర విప్పుకొని మోయ కల్గినంతమూట కట్టుకు పోయింది. లూటీ ఆనేది కేవలం ఆహార ధాన్యాలకుమాత్రమే పరిమితం కాలేదు. సిగరెటు పెట్టెల దగ్గర్నుంచి స్టైప్ రైటర్ల వరకూ, తినుబండారాల దగ్గర్నుంచి ఆహార ధాన్యాల వరకూ అవుపించిన వస్తువులన్నా కొల్లగొట్టుకు పోవటం జరిగింది.

ఇంతటి లూటీ, అరాచక చర్యలు ఈ పట్నంలో ఇది వరకు ఎప్పుడూ జరగలేదు.

పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా అదుపులో వున్నాయి. ఈ రోజు ఎక్కడా ఎలాంటి అల్లర్లూ జరుగలేదు.

రైళ్ల రాకపోకల స్థితి

మదరాసు, డిసెంబరు 17 . మదరాసు కలకత్తా లైనులో యీ వాళ్ళ కూడా రైళ్లు వెళ్ళడం లేదు. మదరాసుకు నిన్న టి రోజున రావలసిన బండ్లు యింకా రాలేదు. గ్రాండుట్రంక్ ఎక్స్‌ప్రెస్ మాత్రం రాయచూరు వాడిమీదుగా నడుస్తున్నది.

రాయచూరు మీదుగా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మరలింపు

నాగపూరు, డిసెంబరు 16 : విజయవాడలో రైళ్లను ఆపుచేయబడడంవల్ల గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటినుండి రాయచూరు, వాడీ,బల్లార్షా మార్గమున నడుపుతున్నారని యిక్కడి రైల్వే అధికారులు తెలిపారు. మదరాసు నుండి ఢిల్లీవెళ్లే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసు నేటి ఉ॥ 9 గంటలకు యిక్కడికి రావలసివుండెను. కాని అది యింకా విజయవాడలో పడివున్నది. గతరాత్రి నాగపూరు నుండి దక్షిణముఖంగా బయలుదేరిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసు వాడీ, రాయచూర్ మార్గమున వెళ్లుతున్నది.

సికిందరాబాదునుంచి విజయవాడకు స్పెషల్ రైలు

సికిందరాబాదు, డిసెంబరు 16 : విజయవాడకూ, ఈ మధ్యలోఉన్న తక్కిన స్టేషనులకూ వెళ్లగోరే ప్రయాణికులకై సెంట్రల్ రైల్వే అధికారులు ఈ ఉదయం ఇక్కడినుంచి ఒక స్పెషల్ రైలువెళ్లే ఏర్పాటుచేశారు.

ఈ రైలు కొండపల్లి దాకా మాత్రమే వెళ్లుతుంది. కొండపల్లినుంచి తిరుగు ప్రయాణంలో ఇది దోర్నకల్లు వరకూ గంటకు 15 మైళ్లు వేగంతోనూ, అటుపిమ్మట సికిందరాబాదుదాకా మామూలు వేగంతోనూ నడుస్తుంది ఈ రైలుపెంట ప్రత్యేకబందోబస్తు సిబ్బందినికూడ పంపించారు.

"రష్యా తొలి పంచవర్ష ప్రణాళిక కంటేమనపథకంఎంతోబాగుంది"

ప్రజాసభలో పంచవర్ష ప్రణాళికపై చర్చ: సభ్యుల ప్రశంసలు

న్యూఢిల్లీ, డిశెంబరు 16: పంచవర్ష ప్రణాళికనుగూర్చి నేడు చర్చప్రారంభమైన సందర్భంలో పార్లమెంటు ప్రజాసభలో ఒక్క కమ్యూనిస్టులు మాత్రం నూటికి నూరుపాళ్లు ఈ ప్రణాళికను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టంగా వ్యక్తమైంది. తక్కిన అన్నిపక్షాలవారు ప్రణాళికను కొంత విమర్శించినా, దాన్ని బాగుచేయడానికి తగిన సూచనలు చేశారు. ఆ కమ్యూనిస్టులు తప్ప తక్కిన రూట్లాడిన వారందరూ, ఇంతవరకు వెనకబడివున్న ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకు రావడానికి ప్లానింగ్ కమిషన్ శ్రద్ధవహించాలని సూచించారు.

కమ్యూనిసుపక్షం అక్టింగు నాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ఈ ప్రణాళిక ఏవిధంగా చూచినా బాగుండలేదన్నారు.

ప్రజల ఆశయాలను, ఆశలను ఆకాంక్షలను, నాయకులు భగ్నంచేసినట్లు ప్రజలకు ద్రోహంచేసినట్లు ఈ ప్రణాళిక రూపిస్తున్నది అని ప్రొఫెసర్ ముఖర్జీ అన్నారు.

కమ్యూనిస్టుల తీరకం వాదాలకు డా॥ సత్యనారాయణ సిన్హా, శ్రీ గోవిందహరి దేశపాండే సమాధానాలు ఇచ్చారు. భారత పంచవర్ష ప్రణాళిక, రష్యాదేశపు మొదటి పంచవర్ష ప్రణాళిక కన్నా బాగుంది అని డా॥ సిన్హా అన్నారు ప్లాను అమలుజరిగితే, తమ ఎత్తులన్నీ భగ్నం అయిపోయి తమకు ఈ దేశంలో గతి లేకుండా పోతుంది. కాబట్టి కమ్యూనిస్టు ఇంతగా ఈ ప్రణాళికను వ్యతిరేకిస్తున్నట్లు శ్రీ దేశపాండే స్పష్టంచేశారు. ఆదీగాక, ఈ ప్రణాళికను కమ్యూనిస్టులు ఇంతగా వ్యతిరేకిస్తూ వుండటంలోనే, ఇది ఎంతో ప్రశస్తమైనదని తేలుతున్నట్లు గూడా ఆయన పేర్కొన్నారు.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ ప్రణాళికను పార్టీదృష్టితో పరిశీలించడం తగదన్నారు, ప్రజలలో ఈ ప్రణాళికయందు విశ్వాసం కల్గకుండా ఎట్టి మాటనుగాని, విషయాన్ని పల్కడం తగదని, శ్రీ పాటిల్ అన్నిపక్షాల వారికి విజ్ఞప్తిచేశారు. మొన్నటి ఎన్నికలలో దేశం ఈ ప్రణాళికను ఆమోదించింది. ఇప్పుడు దాన్ని తెగడటం సబబైన పనికాదని గూడా ఆయన హెచ్చరించారు.

ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు, శ్రీమతి డెమాక్రాటిక్ వర్గం సభ్యులు ప్రణాళికను కమ్యూనిస్టుల్లాగా వ్యతిరేకించలేదు. ప్రణాళికలో జరగవలసివున్న మార్పులను వీరు సూచించారు. సభలో ఒక్కసభ్యుడంటే, ఒక్క సభ్యురాలుమద్దతినిషేధం తగదని ఉపన్యసించారు. ఆయన బొంబాయినుంచి వచ్చిన శ్రీ బి. హెచ్. ఖార్టేకర్, దొంగసారాయి తయారు చేసేవాళ్లు, తప్ప ఇంకా ఎవ్వరూ దీన్ని చూచి సంతోషించడం లేదని ఆయన అన్నారు.

నేటిచర్చ శ్రీ కె. ఎం. పణ్ణికరుసు ప్రసంగంతో ప్రారంభిమైంది. ఈ ప్రణాళిక దృష్టిలో మార్పుఅవసరమని, అప్పుడు వర్గరహితసమాజ నిర్మాణం సాధ్యం కాదని ఆయన అన్నారు.

శ్రీమన్ మోహనదాస్ గంగాబారేజీ స్కీమును ప్రణాళికలో చేర్చవలసిందని, కోరారు

ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ఈ ప్రణాళిక ఇండియాను అమెరికా పక్షరస్పరసహాయ పథకాలకు బానిసను చేస్తున్నదన్నారు. అమెరికావారు దేశాన్ని ఎంతవరకు పారిశ్రామికం చేయనుంటే, అంతవరకే, చేస్తున్నారని ఈవిధంగా అంతర్జాతీయ ప్రతిపత్తివారులను మనం బలపరిచేటట్లు చూడాలని ప్రయత్నం జరుగుతున్నదని కొన్ని ఆరోపణలుగూడా ఈయన తన ప్రసంగంలో చేసారు. కాంగ్రెసు వారులు, ఈయన ఆరోపణలకు అభ్యంతరాలను తెలియజేసారు. కమ్యూనిస్టులు ఎదురు గల్లంతు చేశారు. డా॥ ముఖర్జీ తన ఉపన్యాసాన్ని పొగిస్తూ ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించలేదన్నారు. అసలుప్లానింగు కమిషన్ దీన్ని రచించడంలో ప్రదర్శించడంలో ప్రదర్శించిన దృష్టే అపసవ్యంగా వుంది. ప్రజలంటే, ఈ కమిషన్‌కు దయాదాక్షిణ్యం వున్నట్లు ఎచ్చటా కన్పించడంలేదు అని ప్రొఫెసర్ ముఖర్జీ బ్రహ్మాండమైన అసత్యాన్ని ప్రజలపట్ల ప్రకటించారు.

డా॥ సత్యనారాయణ సిన్హా, ప్రొఫెసర్ ముఖర్జీ ఈ ఉపన్యాసానికి ఘాటుగా ప్రత్యుత్తరం ఇచ్చారు. కమ్యూనిస్టులకు ఈ ప్రణాళిక అమలు జరగడం ఇష్టంలేదు. వీరు దీన్ని ఏ విధంగానైనా దెబ్బతియ్యాలని చూస్తున్నారు. అందుకే ఈ పనికిమాలిన అర్థంలేని విమర్శలన్నీ. నిజానికి మన ఈ ప్రథమ పంచవర్ష ప్రణాళిక, రష్యా వేసిన ప్రథమ పంచవర్ష ప్రణాళికకన్నా బాగుంది. రష్యాలో, ఆ ప్రథమ ప్రణాళికను అమలు జరిపినప్పుడు ప్రభుత్వం ప్రజలను బానాతిప్పలు పెట్టింది. వారికి సరిగ్గా తిండిపెట్టలేదు. రహస్య పోలీసులను పెట్టి బలవంతంగా వారు తను చెప్పి పనిచేసేటట్లు చూచింది. రష్యాలో ఆ ప్రణాళిక అమలు జరిగే టప్పుడు లక్షలకొద్దీ ప్రజలు చచ్చిపోయారు. అటువంటి ప్లాను ఇండియాకు వద్దు. అట్టి బాధలు ప్రజలు పడకుండా వుండడానికే, ఇండియా తన పథకంలో వ్యవసాయానికి అంతప్రాముఖ్యం ఇచ్చింది అని డా॥ సిన్హా అన్నారు.

శ్రీ జి. ఎల్. బన్సాలాల్ ఈ ప్రణాళికను మెచ్చుకున్నారు. దేశంఆర్థికతలో ఇది మహాపరిణామంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో ప్రజల జీవిత ప్రమాణాన్ని పెంచ్చివేందుకు ఇది ఎంతైనా వుపయోగపడుతుంది అన్నారు. అయితే లోటురాజస్వ పద్ధతికి దిగడం మాత్రం తగదని సూచించారు. అంతేగాక ఈప్లాను సరిగ్గా అమలుజరిగేటట్లు చూడడానికి, రాష్ట్రప్రభుత్వాలు తమ వాటాధనాన్ని సరిగ్గా వ్యయపెడుతున్నట్లు పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలనిగూడా ఈయన సూచించారు.

శ్రీ సి. ఆర్. నరసింహం పంచవర్ష ప్రణాళిక సక్రమంగా అమలు జరగలదని, ఇది ప్రజల ప్రణాళిక అని అన్నారు. డా॥ కృష్ణస్వామి లోటు రాజస్వపద్ధతిలకు నష్టం ఏమీలేదు అని అయితే ఆడిబ్బును పెట్టుబడి ఖర్చులకు మాత్రమే వినియోగించాలని సూచించారు

శ్రీ ఎస్. కె. పాటిల్ డబ్బుకన్నా ప్లాను అమలుజరగడం, ప్రజలు దాన్ని అమలుజరపడంలో పుత్సాహాన్ని ప్రదర్శించి, సహకారం నొరపడం ఇవి అవసరమన్నారు. ప్లాను అమలు జరుగుతున్నప్పుడు ప్రతి దశలోను మంచి నాయకత్వం వుండాలని, ప్రజల సహకారాన్ని పొందడానికి మంచి ఏర్పాట్లు జరగాలని గూడా ఆయన సూచించారు. పత్రికలద్వారా, రేడియోలద్వారా, ఈ ప్రణాళికను గురించి, విస్తృత ప్రచారం జరగాలి. ప్రతివ్యక్తికి తాను ఈ విషయమై ఏమి చేయవలసివుందో, అర్థమయ్యేటట్లు చెయ్యాలి. ప్రజల విశ్వాసాన్ని భంగపరచడానికి ఏ రాజకీయ పక్షం ప్రయత్నం చేయరాదు అని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీమతి ఉమానెహ్రూ, శ్రీ పటాస్కర్, శ్రీ గోవిందహరి దేశపాండే; శ్రీ ఖాద్దేకర్‌లు ప్రణాళికను బలపరిచారు. శ్రీమతి అన్నామాస్కరీన్ అమెరికాచేస్తున్న సహాయాన్ని అనుమానిస్తూమాట్లాడారు. శ్రీకృష్ణచంద్ శర్మ, శ్రీ సి. ఆర్. నరసింహం పంచవర్ష ప్రణాళిక సక్రమంగా అమలు జరగలదని, ఇది ప్రజల ప్రణాళిక అని అన్నారు. డా॥ కృష్ణస్వామి లోటు రాజస్వపద్ధతికల్ల నష్టం ఏమీలేదు అని అయితే ఆడిబ్బును పెట్టుబడి ఖర్చులకు మాత్రమే వినియోగించాలని సూచించారు

శ్రీ ఎస్. కె. పాటిల్ డబ్బుకన్నా ప్లాను అమలుజరగడం, ప్రజలు దాన్ని అమలుజరపడంలో పుత్సాహాన్ని ప్రదర్శించి, సహకారం నొరపడం ఇవి అవసరమన్నారు. ప్లాను అమలు జరుగుతున్నప్పుడు ప్రతి దశలోను మంచి నాయకత్వం వుండాలని, ప్రజల సహకారాన్ని పొందడానికి మంచి ఏర్పాట్లు జరగాలని గూడా ఆయన సూచించారు. పత్రికలద్వారా, రేడియోలద్వారా, ఈ ప్రణాళికను గురించి, విస్తృత ప్రచారం జరగాలి. ప్రతివ్యక్తికి తాను ఈ విషయమై ఏమి చేయవలసివుందో, అర్థమయ్యేటట్లు చెయ్యాలి. ప్రజల విశ్వాసాన్ని భంగపరచడానికి ఏ రాజకీయ పక్షం ప్రయత్నం చేయరాదు అని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీమతి ఉమానెహ్రూ, శ్రీ పటాస్కర్, శ్రీ గోవిందహరి దేశపాండే; శ్రీ ఖాద్దేకర్‌లు ప్రణాళికను బలపరిచారు. శ్రీమతి అన్నామాస్కరీన్ అమెరికాచేస్తున్న సహాయాన్ని అనుమానిస్తూమాట్లాడారు. శ్రీకృష్ణచంద్ శర్మ,

గోవలో సామ్రాజ్యవాదుల యుద్ధస్థావరం

ఆసియాలోకల్లాప్రధానంగాఉంటుందనివార్తలు

బొంబాయి, డిసెంబరు 17: ఇండియా పడమటితీరంలో వున్న పోర్చుగీస్ వలస గోవా ఆసియాలోని అట్లాంటిక్ రాజ్యాల యుద్ధస్థావరాలన్నిటిలోకి ప్రధానంగా తయారవుతున్నట్లు బొంబాయిలోని గోవన్ యునైటెడ్ ఫ్రంటుకు వార్తలువస్తున్నవి. స్పెయిన్ పోర్చుగల్ న్య

ఏజెంట్లు కావలెను

పర్దింగ్సు, కోటింగ్సు, చీరలు, స్త్రీల వస్త్రములు, ఉన్నివస్తువులకు ఏజెంట్లు కావలెను. కాంపిల్సు ఉచితము.
Western Textiles Ludhiana.

కావలెను

వెలకు రు 150/-లు మరియు అలవెన్సుల మీద మా కొత్త మాడల్ కాంటెన్ కలము లకు ఇండియా అంతటా గల ప్రతిపట్టణం, నగరంలో ఏజంట్లుకావలెను. కాంపిల్సుకు, ఉచితంగా ఏజెన్సీ షరతులకు వ్రాయండి. కాలులు యింగ్లీషులోనే వ్రాయండి.
BRITISH PEN STORES (INDIA)
27, Queen's Road, DELHI-6

ఘనసారచందివి

ఎరువు, తెలుపు, పసిమి, చిరుకుగల తృ, పురుషుల వ్యాధులను ఖండించును. పీపా రు. 2/4. అనుపానమునకు చందివి అత్తరు పీపా రు 1/- పోస్టేజి 12 అణాలు. పి. శి ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము, పెరిదేపి. (నెల్లూరు జిల్లా)

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మద్రాసు ఎలక్ట్రిసిటీ సిస్టమ్. జనరేషన్ సర్కిల్.

బిల్లివాక్కం, చేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషనులవద్ద బొగ్గు పనులు (Coal handling) నిర్వహించుట వగైరా.

కలవరు పై "చేసిక్ బ్రిడ్జి, బిల్లివాక్కం పవర్ స్టేషన్ వద్ద బొగ్గు పనులు (Coal handling) నిర్వహించుట వగైరా" అని వ్రాసి, టెండరు పేరు వివరముగా వ్రాసి పంపుకొన్న సీలు వేసిన టెండర్లు మద్రాసు-12 చేసిక్ బ్రిడ్జి యం. ఇ. యస్. పవర్ స్టేషను వద్ద నున్న సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) వారి ఆఫీసునందు సమర్పింపుచేసి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) యం. ఇ. సి. వారు యే జత టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని తిరస్కరించుటకు అధికారము కలదు.

(సం) ఏ. ఆర్. యస్. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
(జనరేషన్)
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్,
యం. ఇ. యస్. పవర్ స్టేషన్,
చేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12.

రిజిష్టర్డు

ఉబ్బసం (దాసు)

తత్వపాసికి ప్రసిద్ధ ఖ్యాతిగాంచిన "చిత్రకోట అమృతి"ని 31-12-52 పూర్వమార్గ ఒక్క మోతాదు సేవించిన, ఉబ్బసాన్ని శాశ్వతంగా నివారించును. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.
Mahatma Shri Janki Sawa Asram,
P. O Chitrakot (U P)

ఈస్ట్రన్ రైల్వే.

క్లెయిమ్సు సెక్షనును గార్డన్ రీచ్ ఆఫీసునుండి కోయిల్ ఘాటునకు మార్పు:

ఇదివరలో బి. యన్. రైల్వేలో వుంటూండిన నాగపూరు, చక్రధరపూరు, కుర్దా రోడ్డు కమర్షియల్ జిల్లాలలోని స్టేషనులకు సంబంధించిన నష్టపరిహారం క్లెయిములు పరిష్కరించుచుండిన క్లెయిమ్సు ఆఫీసు లోని ఒక భాగము హాట్ నం. 19, గార్డన్ రీచ్, కిడ్డర్ పూరునుండి ఛీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసు, 8 కోయిల్ ఘాట్ వీధి, కలకత్తాకు మార్పు చేయబడినది.

కాబట్టి దిగువ వివరించిన ప్రకారం ఆయా అధికారులకు తమ కాంపెన్సేషన్ క్లెయిముల ఉత్తరాలు పంపవలసినదని ప్రజలను కోరడమైనది.

1. ఛీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, నెం. 8 కోయిల్ ఘాటువీధి, కలకత్తా.— లోగడ బి యన్. రైల్వేలో చేరి యుంటూండిన నాగపూరు, చక్రధరపూరు, కుర్దా రోడ్డు జిల్లాలలోని స్టేషనులకు బుక్కు కాబడిన కన్సైన్మెంట్లకు సంబంధించిన నష్టపరిహారం క్లెయిములకు వ్రాయవలెను.

2. ఛీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, నెం 1 రాయల్ ఎక్సుఛేంజి స్టేషన్, కలకత్తా:- పైన తెలిపిన స్టేషనులు గాక, లోగడ బి యన్. రైల్వేతో చేరియుండిన ఇతర రైల్వే స్టేషనులకు బుక్కు కాబడిన కన్సైన్మెంట్లకు సంబంధించిన నష్టపరిహారం క్లెయిములకు వ్రాయవలెను.

చీఫ్ కమర్షియల్,
సూపరింటెండెంటు.

రాష్ట్రవార్తలు

గుడివాడ

భారతీయమతి సప్తమ వార్షికోత్సవం శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజు గారి యధ్యక్షతనను యీనెల 7 వ తేదీన జరిగింది. ఈ సందర్భంలో ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిగారికి సన్మానం జరిగింది. సమితి కార్యదర్శి శ్రీ కె. దుర్గామల్లికార్జునరావుగారు సమాజపత్రం చదివారు. కవిగారు తమ గ్రంథములోని కొన్ని పద్యాలు చదివి వినిపించారు. శ్రీ గెడ్డమణుగు వెంకట అప్పారావుగారు, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు పుష్పస్వాగతం చేశారు.

చిత్తూరు

పట్టణమున్నిపలు ఛేయిర్మన్ శ్రీమతి ఆర్. రత్నాబాయమ్మగారు యీనెల 6 వ తేదీన కౌన్సిల్ సభ్యులకు విందుచేశారు. అవంతిరం రత్నాబాయమ్మ, శ్రీనివాస అయ్యంగారు, సింగరాచార్యులు, విజయసింహ రెడ్డిగార్లు ఉపన్యసించారు. శ్రీమతి సుగంధమ్మగారి వందనములతో సమావేశం ముగిసింది.

మాదరపాకం

ఇక్కడ యీనెల 8 వ తేదీన కుజాతి యునైటెడ్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం శ్రీ దేవి వీరభద్రం గారి అధ్యక్షతనను జరిగింది. శ్రీ రామస్వామిగారు పుష్పస్వాగతం యీలాంటి క్లబ్బులు యావకులు విరివిగా స్థాపించాలని అన్నారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ దైవభక్తితోపాటు దేశభక్తి కూడ కలుగుతుందని అందుకని దైవభక్తి ప్రతివానికి అవసరమని అన్నారు.

గోవవీడు

గ్రామాబాదు కాంగ్రెస్ నాయకులగు శ్రీ మాడుపాటి రామచంద్ర రావుగారి మరణంపట్ల సానుభూతిగా ఈ గ్రామంలో డిశంబరు 7 వ తారీఖులు జరిగింది. ఆ సాయంత్రం ఒక సానుభూతి సభనుగూడ ఏర్పాటుచేశారు. సభలో శ్రీ ఊటుకూరి నరసింహారావు, శ్రీ కన్నెకంటి శివరామకృష్ణ శాస్త్రి ప్రభృతులు ఉపన్యసించారు. సభ జరుగుతూవుండగా కమ్యూనిస్టులు కొంతమంది ఎఱ్ఱజెండాలు పుచ్చుకొనివచ్చి గల్లంతుచేశారు.

హనపాముల

యస్. ఆర్. ఆర్. బోర్డుహైస్కూలులో యీనెల 8 వ తేదీన ప్రధానోపాధ్యాయులు శ్రీ మెవ్వ మూణిక్యారావుగారి అధ్యక్షతనను ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిగార్కి సన్మానం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శాస్త్రిగారికి శుభదినాలవను బహూకరించారు. శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి, దామోదరశాస్త్రిగారలు పుష్పస్వాగతం చేసిన పిదప కవిగారు ప్రజలు గ్రాంథిక భాషనే వాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తాటూరు

స్థానిక హైస్కూలులో యీనెల 9 వ తేదీన ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిగార్కి సన్మానం జరిగింది. ఉపాధ్యాయసంఘం, విద్యార్థిసంఘం, వారు సన్మాన పత్రాలు చదివారు. సభాధ్యక్షులు శ్రీ సోమయాజులుగారు కవిగారి భాషాసేవను ప్రశంసించారు. తరువాత కవిగారు ప్రాచీనాంధ్ర కవులను గూర్చి ప్రసంగించారు.

విజయవాడ

వ్యవసాయ కూలీల జీవన పరిస్థితుల అభివృద్ధికై ఒక నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందజేసినని మిత్రం శ్రీ వేముల కూర్మయ్యగారి నాయకత్వాన ఫిబ్రవరి మొదటివారంలో వ్యవసాయకూలీల రక్షణ యాత్ర జరుగుతుంది. చిన్న రైతులు, కూలీలు పాల్గొనాలని శ్రీ వి. సి. కేశవరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

విశాఖపట్నం

దేశంలో ఆహార, వస్త్ర సమస్యలను పరిష్కరించడానికి, కులభేదాలు రూపుమాపడానికి యిక్కడ యిటీవల "విశ్వానుతేజసంఘం" అనే పేరుతో వొక నూతనసంఘాన్ని పెండ్సన్ గారు స్థాపించారు ఉదారులు ఆర్థికసహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అమలాపురం

శ్రీ యస్. రంగరాజన్ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్‌జడ్జి, రాజమండ్రి) స్థానికకోర్టులను నవంబరు 27, 28, తేదీలలో తనిఖీ చేశారు. పట్టణ న్యాయవాది సంఘంవారికి విందు చేసింది. సంఘాధ్యక్షులు శ్రీ పద్మనాభం నాయుడుగారు స్వాగతం చెపుతూ వారి నియామకాన్ని హర్షిస్తూ స్థానికకోర్టుల అవసరాలను వివరించారు. శ్రీ రంగరాజన్ తిరిగి ప్రసంగించారు సంఘ కార్యదర్శి జి. యస్. యస్. మూర్తిగారి వందన సమర్పణలతో సమావేశం ముగిసింది.

బందరు

ప్రఖ్యాత కవుల్ విద్వాంసులు శ్రీ పి. యం. మునిరామయ్యగారి స్థానిక శిష్యబృందం వారణాసి బ్రహ్మయ్యశాస్త్రిగారి అధ్యక్షతనను డిసెంబరు 1 వ తేదీ సమావేశమై సన్మానించారు. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ చిన్నూరి గారు రామయ్యగారి ప్రతిభను వివరించారు. శ్రీ జాజేపల్లి కృష్ణారావుగారు ఒక సన్మానపత్రం సమర్పించారు. శ్రీ విజయపారధి ఆచార్యగారు తవుల్ వాయిద్య ప్రాధాన్యాన్ని వివరిస్తూ రామయ్యగారికి సువర్ణ కంఠాభరణం బహూకరించారు. అనంతరం నాగస్వర కచ్చేరీ జరిగింది.

విధ్వంసక చర్యలు సమర్థనీయం కావు

గుంటూరు జిల్లాకలెక్టర్ హెచ్చరిక

గుంటూరు, డిసెంబరు 18: ప్రత్యేక ఆంధ్రరాష్ట్రోద్యమం సందర్భంగానూ, శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల తమ హృదయభక్తి, ఆందోళనలను వెలిబుచ్చడానికి యీ నెల 10 వ తేదీన జరిగిన హర్తాళ్, మొదలయిన వాటిని గురించి చర్చించడానికిగాను పట్టణంలోని వివిధపార్టీల నాయకులను వేటి మధ్యాహ్నం గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామిగారు సమావేశపరిచారు. శ్రీయుతులు పడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు, గుళ్ళపల్లి పున్నయ్య శాస్త్రి, చైర్మన్ చేబ్రోలు హనుమయ్య, చావలి సూర్యనారాయణ, జొన్నలగడ్డ రామలింగయ్య, దేశిరాజు కృష్ణశర్మ, డి. వి. ఆప్పారావుగారలు ఈ సంప్రదింపులలో పాల్గొన్నారు. జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారు కూడా యీ సమావేశానికి హాజరయినారు.

జిల్లాకలెక్టరు శ్రీ కృష్ణస్వామిగారు ఈ సమావేశం యేర్పాటు చేయవలసిన అవసరాన్ని వివరిస్తూ ఈ నెల 10 వ తేదీన జరిగిన హర్తాళ్ సందర్భంలో కొన్ని విధ్వంసకపనులు జరిగినవనీ, ముఖ్యంగా రైళ్లు రాకపోకలకు చాలా ఆటంకాలు కలిగినవనీ, ప్రయాణీకులు చాలా యిబ్బంది పడవలసి వచ్చిందనీ, తరువాత ఇటువంటి పనులే పిఠాపురం, సర్వారావుపేట, మొదలయిన ప్రాంతాలలో జరిగినట్లు వార్తలు వచ్చినవనీ, ఈ రోజున మంగళగిరిలో ఉదయం 9 గంటలకు బండిని ఆపివేయడమేగాక ప్రయాణీకులను కూడా చాలా యిబ్బంది పెట్టారనీ, యీ పనులకు పట్టణ ప్రముఖులెవ్వరు బాధ్యులు కారని తనకు తెలుసునని చెప్పారు.

ప్రక్రమమైన నాయకత్వం లేకుండా ముఖ్యంగా 16 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలు ఈ కార్యక్రమంలో గమనించదగ్గ విషయమనీ, రైల్వే ఆస్తిపాస్తులకు నష్టం కలిగించాలనే ఆ చిన్నపిల్లల కుంటుందని తాను అనుకోవడంలేదనీ, బాధ్యతా రహితంగా జనసమూహం బయలుదేరినప్పుడు ఎప్పుడెక్కడ ఏమి జరుగుతుందో వూహించడం కష్టమనీ, అటువంటి పరిస్థితులను ప్రజలను అదుపులో పెట్టడానికి పోలీసులు కొంత దౌర్జన్యం చేయవలసి వస్తుందేమోనని కలెక్టరుగారన్నారు. ఇటువంటి చర్య లికముందు జరుగకుండా వుంటేటట్లు వివిధ రాజకీయపార్టీల నాయకులు ప్రజానాయకులు చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంకొరకు ఆందోళన చేసే హక్కు ఆంధ్రులకున్నదనీ అయితే హింస, దౌర్జన్యం, మొదలయిన విధ్వంసకచర్యలు మాత్రం సమర్థనీయం కావన్నారు. ఏ పార్టీ అధికారంలోవున్నా పరిపాలన సుస్థిరంగా వుండవలసివున్నది. ఆ బాధ్యతే పరిపాలనా యంత్రంమీద నున్నది. ఆంధ్రరాష్ట్రం వచ్చినా రైలుస్టేషన్లు, రైళ్ళు అవసరమేగదా? వాటిని ధ్వంసంచేస్తే వచ్చేదేమిటి? ఇప్పుడు ప్రతిరోజు తెనాలినుంచి గుంటూరుకు 100 టన్నుల నీళ్ళు వస్తున్నవి. ఇప్పుడీ కళ్లోలాల వెనుకతో రైల్వేఅధికారులు వాటిని ఆపివేయవచ్చు. అంతేగాక మైలో మొదలయిన ఆహార పదార్థాలను కూడా రైళ్ళమీదనే చేరవేయవలసి వున్నది. కనుక ఇకముం దిట్టి విధ్వంసకచర్యలు జరుగకుండా చూడవలసిందిగా ప్రజానాయకులను కలెక్టరుగారు అభ్యర్థించారు.

ఈ నెల 10 వ తేదీన జరిగిన అల్లరులతో తమకెట్టి సంబంధంలేదనీ, అసలు అవి ఎవరూ తలపెట్టినవి కావనీ, బాధ్యతారహితంగా ఎవరికిష్టమువచ్చినట్లు వారు చేశారనీ, ఇకముం దట్టివి జరుగకుండా చూడగలమనీ, ఈ సందర్భంలో ప్రజల కొరకరపత్రంద్వారా విజ్ఞప్తి చేయగలమనీ, ఒక బహిరంగ సమావేశం కూడా యేర్పాటుచేసి ప్రశాంతంగా ఉద్యమం సాగించవలసిందిగా ప్రజలనుద్బోధించగలమనీ శ్రీ నరసింహారావుగారు తదితర స్థానికనాయకులు కలెక్టరుగారికి సమాధానం చెప్పారు.

(స్వ. వి.)

సంఘసేవకులసభ: ప్రతినిధుల సత్కారం

మదరాసు, డిశంబరు 14: ఆరవ అంతర్జాతీయ సంఘసేవా మహాసభ ప్రతినిధుల గౌరవార్థం ప్రముఖ నగర పౌరుడు శ్రీ పొందురంగయ్య గారు విందు ఇరిపారు. తిరువాత ప్రతినిధులు కుమారి కమల నృత్య ప్రదర్శనం వీక్షించారు. నృత్య ప్రదర్శనం ప్రారంభించకొనటానికి ముందు న్యా. ఏ. యస్. పి. అయ్యరుగారు ప్రాచీన భారతీయకళల గూర్చి మాట్లాడారు. భారతీయ దేవాలయాలలోగల శిల్ప విశేషాలు భారతదేశపు ప్రాచీన నాగరికతను ప్రతిబింబింప చేస్తున్నదని చెప్పారు. భారతీయ సంగీతము ముఖ్యముగా తెలిపబడునని, ఆజ్ఞానముబడయటానికి గురువువద్ద కలిసం నాలుగైదు ఏళ్లు శిక్షణ పొందిడం అవసరమన్నారు.

నృత్యప్రదర్శనం పూర్తి అయిన తరువాత శ్రీ బి. గోపాలరెడ్డి గారు కుమారి కమలకును ప్రతినిధులకు వందనాలు తెలిపారు.

భారతదేశంలో స్త్రీలు ధరించే పలు రకాల నుస్తాబులు ప్రతినిధులకు ప్రదర్శింపబడ్డాయి.

మొరాకో సుల్తానుకు ఫ్రాన్సు బెదిరింపు

రాజకీయ సంఘ సమావేశంలో ఇండోనీషియా ప్రతినిధి ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 15: మొరాకో సుల్తానును పదభ్రష్టుని చేస్తానని ఫ్రాన్సు బెదిరించిందని నేడు రాజకీయసంఘ సమావేశంలో ఇండోనీషియా ప్రతినిధి పాలార్ ఆరోపించారు.

సమితిలో ఉత్తరాఫ్రికా స్వాతంత్ర్యకాముకుల సంఘ ప్రతినిధిగా వుంటున్న ఎల్ అబీద్ బూహాఫా ఈవిషయం గురించి వచ్చిన టెలిగ్రామును ప్రతినిధులకు అందచేసినట్లు ఆయన అన్నారు. మొరాకో సమస్యను చర్చించాలని సమితి చేసిన నిర్ణయంతో తనకు తీవ్ర ప్రమేయం లేదని ప్రకటించవలసిందిగా సుల్తానును ఫ్రాన్సు ఒత్తిడి చేస్తోందని ఆ టెలిగ్రాంలో వుంది.

మొరాకోలో ఫ్రెంచి పరిపాలన గురించి అరబ్బు, ఆసియా రాజ్యకూటమి చేసిన ఫిర్యాదుపై రాజకీయ సంఘం నేడు మళ్లీ చర్చప్రారంభించింది. పాలార్ ప్రసంగిస్తూ ఈ సంఘంలోని అధికసంఖ్యాకులు టునీషియా విషయంలో ఫ్రాన్సుపట్ల పక్షపాతం చూపుతున్నారు. ప్రచ్ఛన్నయుద్ధంలో పాశ్చాత్య శిబిరకూటమి బలహీనంగా కాకుండావుండేటట్లు చూసుకోనందుకు వారు ఇలా చేస్తున్నారనీ ఆయనన్నారు.

టిన్‌టిన్‌లో బ్రిటిషు ప్రతినిధి కార్యాలయం బంద్

లండన్, డిసెంబరు 15: తూర్పు చైనాలోని టీన్‌టిన్‌లోగల తమ కాన్సులేట్ జనరల్ (ప్రతినిధి కార్యాలయం)ను మూసివేయడానికి నిశ్చయించినట్లు బ్రిటిషు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇది పోతే యీ చైనాలో బ్రిటిషువారి ప్రతినిధి కార్యాలయం పాంఘైలోమాత్రం ఒకటి వుంటుంది. పెకింగ్‌లో బ్రిటిషు రాయబారి కార్యాలయం వుంది.

అంతర్జాతీయ టూరిస్ట్ క్లబ్ వార్షికోత్సవం

వివిధ దేశాలకు చెందిన పత్రికల ప్రదర్శనం

హనుమాబూబాద్, డిసెంబరు 18: అంతర్జాతీయయాత్రికుల క్లబ్ వార్షికోత్సవం త్వరలో జరపడానికి సన్నాహాలు చురుకుగా జరుగుతున్నవి. ఈ సందర్భంలో విదేశీయులవల్ల కలిగే జ్ఞానం, ఆర్థిక లాభాలనుగురించి ఒక గోష్ఠి జరపడానికి సన్నాహాలు జరుగుతున్నవి.

వివిధదేశాలకుచెందిన పత్రికల ప్రదర్శనం ఏర్పాటు చేయడానికి కూడా సన్నాహాలు జరుగుతున్నవి. విదేశాలకు వెళ్ళి వచ్చినవారు ఆ ఉత్సవానికి హాజరు కావలెనోయినట్లయితే తమ ప్రసంగాలు పోస్టుద్వారా తమకు పంపించవలసిందిగా క్లబ్బువారు అభ్యర్థిస్తున్నారు. ఇటలీ, ఫ్రాన్సు, బెల్జియం మొదలైన అమెరికా దేశాలకు చెందిన టూరిస్టు చిత్రాలప్రదర్శనాన్నికూడా ఏర్పాటుచేయడానికి క్లబ్ వారు సన్నాహాలు జరుపుతున్నారు.

వివిధదేశాలకు చెందిన రకరకాల యిటికలను తెప్పించి ఈ ప్రదర్శనంలో ప్రదర్శించటానికి శ్రీ బి.ఎస్. గుప్తగారు కృషి చేస్తున్నారు తమ తమ దేశాలలో పాలుపడే పట్టికలను పంపించ వలసిందిగా వివిధ దేశాల ప్రభుత్వాలకు శ్రీ గుప్తగారు వ్రాశారు. అనేక దేశాలు తమ పత్రికలను పంపించ గలమని వాగ్దానం చేసినవి. ముఖ్యంగా అమెరికానుంచి ఈ ప్రదర్శనానికై వచ్చే జనవరి నాటికి పత్రికలు రాగలవని తెలుస్తున్నది.

అంట్లాంటిక్ దేశాల బలగం పెంపుదల

రిడ్జివే, మెకార్థర్ల సూచనలు

పారిస్, డిశంబరు 16: ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక దేశాల తాలూకు దెబ్బతీసే దళాలు సర్వ సన్నద్ధమైవుండాలంటే వచ్చే సంవత్సరం 35 కొత్త విమానాశ్రయాలు నిర్మించాలనీ, బలగాన్ని త్వరితగతిని పెంపొందించుకోవాలనీ పాశ్చాత్య దేశాలకు చెందిన ఇరువురు సైనిక ప్రముఖులు నేడు సూచించారు.

ఈ ఒడంబడికకు భాగస్వాములైన 14 దేశాల మంత్రుల సమావేశం నేడు జరిగింది. యూరపులోని మిత్రమండలి భూసైన్యాలకు అధిపత్యం వహిస్తున్న సుప్రీం కమాండర్ రిడ్జివే, అట్లాంటిక్ నౌకాదళాల అధికారి అడ్మిరల్ విండోకు మెకార్థర్‌పైన తెల్పిన సూచనలనూ ఆ సమావేశంలో చేశారు.

క్రిస్మస్‌నాటికి సేవూల్ ఆక్రమణ

పెకింగ్ రేడియో ప్రకటన

సేవూల్, డిశంబరు 15: క్రిస్మస్ నాటికి కమ్యూనిస్టుసేనలు సేవూల్‌లో వుండగలవని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

(యు. పి. ఐ.-ఫ్రాన్స్‌ప్రెస్)

పసిఫిక్ రక్షణం ఒప్పందం విస్తృతి

అమెరికా కొత్త ప్రభుత్వంతో చర్చిల్ చర్చించే సూచన

లండన్, డిసెంబరు 15: పసిఫిక్ రక్షణకై అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండులు చేసుకొన్న ఒప్పందంలో ఆగ్నేసియాకూ, అక్కడ అవసరమైన ఇతర రాజ్యాలకూ భాగస్వామ్యం లభింపచేసే విషయమై ప్రధాని చర్చిల్ ఐసెన్‌హోవర్ ప్రభుత్వంతో చర్చింపనున్నారని ఇక్కడ రాజకీయాధికారవర్గాలలో భావిస్తున్నారు. చర్చిల్ వసంతకాలంలో వాషింగ్టన్ వెడతారు.

ఇటీవల ఇక్కడ జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ ప్రధానులతో చర్చిల్ ఈ విషయమై సంప్రతించారనీ, వారి అభిప్రాయాలకు అనుగుణంగానే చర్చిల్ ఈవిషయం అమెరికా ప్రభుత్వంతో చర్చించనున్నారనీ కూడా ఈ వర్గాలలో అన్నారు.

అమెరికాలో కమ్యూనిజం మీద దండయాత్ర

దేశంలో స్వాతంత్ర్యాన్నే అణచరాదని ట్రూమన్

వాషింగ్టన్, డిసెం 15: "అమెరికన్ ప్రజలు తమ దేశంలో కమ్యూనిజంమీద దెబ్బతీసేటప్పుడు కమ్యూనిస్టులు ఇతరులమీద దెబ్బతీయటానికి ఉపయోగించే పద్ధతులను మాత్రం వాడరాదు. బయటదేశాల్లో స్వాతంత్ర్యానికి హానికలుగుతున్నదనే కారణంవల్ల మన దేశంలో మే స్వాతంత్ర్యాన్ని అణిచివేయరాదు. అట్లా చేస్తే హానికలుగుతాయేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకోకపోతే వారిపనే తయారవుతాము" అని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు హెచ్చరించారు.

అమెరికన్ రాజ్యాంగాన్ని, స్వాతంత్ర్య ప్రకటనాపత్రాన్ని భిద్రపరిచిఉంచే కొత్తభవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ట్రూమన్ హెచ్చరిక చేశారు.

మణిపూర్ కమ్యూనిస్టు నాయకునిమృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: మణిపూర్ కమ్యూనిస్టు నాయకుడు-ఇరవత్ సింగ్ బర్మాలో మిం థా అనే చోట మరణించినట్లు వార్త వచ్చింది కాని అది ఇంకా ధృవపడలేదని హోం మంత్రి కట్టూ నేడు పార్లమెంటులో తెలియజేశారు. ధృవపడనందువల్ల వారంటును రద్దుచేయలేదు.

ఇరవత్ సింగ్ అరెస్టుకు 10 వేల బహుమతి ప్రకటించబడ్డది. ఆయన అనుచరులు 18 మంది ఇంకా పరారీలోనే ఉన్నారు.

నెల్లూరు తాలూకాలో పంచాయతీ ఎన్నికలు

ఇడిమేపల్లి గ్రామంలో

నెల్లూరు తాలూకాలో పంచాయతీ యెన్నికలు ప్రారంభమైనవి. ఈనెల 18-న ఇడిమేపల్లి పంచాయతీ ఎన్నికలు జరిగినవి. శ్రీయుతులు పామ యాదగిరి ఆర్. చిన్నయ్య, ఉప్పు సుబ్బయ్య, అన్నం వెంకటరమణయ్య, చెల్లంకొండ గురవయ్య, గుమ్మా రామయ్యగారలు సభ్యులుగానూ, పామ వెంకటరెడ్డిగారు అధ్యక్షులుగానూ ఎన్నికయినారు.

దేవనబండలో చోరీ

సుమారు 6,000 రూ॥ల సొత్తు అపహరణ

పత్తికొండ, డిశంబరు 15: ఇక్కడికి సమీపంలో వున్న దేవనబండ గ్రామంలో వారం రోజుల క్రిందట ఇంటి కిటికీలు బద్దలుకొట్టి సుమారు ఆరువేల రూపాయలు విలువగల నగలు చీరెలు మొదలయినవాటిని ఎవరో అపహరించారు. పోలీసువారు ఈ చోరీని గురించి దర్యాప్తు జరుపుకున్నారు.

(స్వ. వి.)

కమ్యూనిస్టు పార్టీనుండి తొలగింపు

కర్నూలు, డిసెంబరు 14: పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ పి. హనుమంతరావు, టి. మన్మన్న, ఆర్. తిప్పారెడ్డిగార్లు, కమ్యూనిస్టుపార్టీనుండి తొలగించబడ్డారని జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సుద్రం వెంకటరెడ్డిగారు నిన్న తెలియజేశారు. వీరిలో హనుమంతరావు, తిప్పారెడ్డి గారలు స్వతంత్రులుగా పోటీచేసి కౌన్సిలుకు ఎన్నికైనారు.

లారీక్రిందపడి దుర్మరణం

రాజమండ్రి, డిసెంబరు 15: గత రాత్రి రెండున్నరగంటలకు రాజమండ్రిలో గ్రాండు ట్రంకురోడ్డు మీద డాక్టర్ దుర్గాప్రసాదరావుగారి ఇంటిఎదురుగా యం. డి ఇ. 1568 వ నంబరు లారీక్రిందపడిందూరు సుబ్బారావుఅనే 20 యేండ్ల యువకుడు మరణించాడు. టవున్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ దేవిరెడ్డి వెంకటేశ్వరరావుగారు శవపంచాయతీ జరిపించారు. పోలీసువారు దర్యాప్తు జరుపుకున్నారు.

(స్వ. వి.)

దేవకి ఒప్పుదల వాజ్మూలం

నిర్బంధంవల్ల యిచ్చినట్లు ప్రకటన

మదరాసు, డిశంబరు 17: దేవకి ఒప్పుదల వాజ్మూలం తీసుకొన్న 7 వ రాజధాని మేజిస్ట్రేటు నిన్న రాజధాని ప్రధాని మేజిస్ట్రేటు శ్రీ యం ఏ. వెంకట్రమణ నాయుడుగారి ఎదుట ఆళవందార్ హత్యకేసు సందర్భంలో సాక్ష్యమిచ్చారు.

7 వ రాజధాని మేజిస్ట్రేటుగానున్న శ్రీ నారాయణగారు అక్టో 3 వ తేదీని దేవకి ఒప్పుదల వాజ్మూలం యివ్వదలచినట్లు పెనిడెన్షియరీ సూపర్నింటెండెంటు ద్వారా రాజధాని ప్రధాన మేజిస్ట్రేటుకు లేఖ తమకు పంపబడ్డదని ఆ మరుసటిరోజు దేవకి కోర్టులో హాజరైందని అన్నారు. ఆ రోజున దేవకి స్వచ్ఛికముగా ఒప్పుదల వాజ్మూలం యివ్వనెంచి యున్నదాయని తను అమెను అడిగినట్లును తాను యిష్టపడితే వాజ్మూలం యివ్వదలచినట్లు ఆమె చెప్పి ఆ మరుసటి రోజు ఆంగ్లములో వాజ్మూలం యిచ్చినదని ఆయన అన్నారు.

దేవకి ఆక్షేపణ

ఈ సమయంలో దేవకి ఆ వాజ్మూలాన్ని కోర్టులో చదవరాదని ఆక్షేపించి అది నిర్బంధంమీద యివ్వబడ్డదని అరిచింది.

కోర్టు వ్యవహారాన్ని యీ రీతిగా ఆటంకపరచరాదని ముద్దాయిని హెచ్చరించుదుని మేజిస్ట్రేటు ముద్దాయి యొక్క అడ్వకేటుతో చెప్పారు.

మేజిస్ట్రేటు ముద్దాయి ఒప్పుదల వాజ్మూలమును కోర్టులో పూర్తిగా చదివారు.

అంతకుముందు ముద్దాయి తరపున అడ్వకేటు ఒప్పుదల వాజ్మూలం ప్రకటింపబడితే జూరీచే విచారింపబడవలసిన యీటువంటి కేసులో వారలకు దురభిప్రాయం ఏర్పడటానికి అవ్వదం కలుగునని అందువల్ల ఆ వాజ్మూలం ప్రకటింపబడటానికి అనుమతించరాదని విన్నవించారు. ఈ విన్నపం అనుసరించి ఆ ఒప్పుదల వాజ్మూలం ప్రచురించ వద్దని మేజిస్ట్రేటు పత్రికలవారికి విజ్ఞప్తి చేశారు.

కాల్గవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ వి. రామస్వామిఅయ్యర్ గారు దేవకి ఒప్పుదల వాజ్మూలం యివ్వనుద్దేశించినట్లు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు కువ్రాసిన దరఖాస్తుమీద ఆమె పిటిషన్ 22 వ తేదిని తమకోర్టులో హాజరు పరుపబడ్డదని చెప్పారు. తను ఆమెను పోలీసునిర్బంధం నుండి తప్పించి పెనిటెన్షియరీకి పంపి మరుసటిరోజున కోర్టులోకి హాజరు చెయవలసిందిగా ఉత్తరువు చేసినట్లు మరుసటిరోజున ఆమె కోర్టులో హాజరైనపుడు ఒప్పుదల వాజ్మూలం యివ్వటానికి యిష్టపడలేదని ఆమె చెప్పినదని ఆయన అన్నారు

అంతటితో ఆరోజు విచారణ ముగిసింది.

కౌన్సిలు సభ్యత్వానికి రాజీనామా

మదరాసు, డిశంబరు 16: కిసాన్-మజ్దూర్ ప్రజాపార్టీకిచెందిన మదరాసు కౌన్సిలు సభ్యుడు శ్రీ పుల్లెల సీతారామయ్యగారు ఆంధ్ర రాష్ట్ర సమన్వయకర్తకు ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న పైఖరియెడల అసమ్మతి సూచకముగా కౌన్సిలు సభ్యత్వానికి రాజీనామాయిస్తూ తనుపార్టీ నాయకునికి లేఖను అందజేసినారని శ్రీ కాకినాడనుండి యిక్కడ అందినవార్త తెలుపుతోంది.

రెడ్‌హిల్సుచెరువు నీటిమట్టం

మదరాసు, డిశంబరు 16: రెడ్‌హిల్సు చెరువు నీటిమట్టం యీవాళ 44.86 అడుగులు అయియున్నది. చెరువు నిండటానికిది ఒక అడుగు మాత్రమే తక్కువ. ఎగువపల్లయి కాలువలో 6 అడుగులు దిగువ పల్లయి కాలువలో 6.4 అడుగుల నీరు ప్రవహిస్తోంది-పూండి రిజర్వాయరులో నుండి నీళ్లు వదిలినందున అక్కడ నీటిమట్టం 16.6 అడుగులకు తగ్గింది.

మదరాసు పురోయిలలో డిశంబరు 28 వ తేదినుండి రోజుకు యిప్పటివలె 18 వేల మిలియన్ల గ్యాలెన్లు

మద్రాసువార్తలు

మదరాసు, డిసెంబరు, 16. మద్రాసుపట్టణంలో 1949 మద్రాసు డ్రగ్స్ (కంట్రోలు) చట్టనిర్వహణ మద్రాసు కలెక్టరుకు అప్పగించబడింది.

* * *

పనుకబడ్డ తరగతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకై ప్రభుత్వం రూ. 75,000 లో మంజూరు చేసింది

* * *

తమిళనాడులో తుఫానుకు గురియైన-వారికి సహాయంఒనగూర్చేందుకై భారత ప్రధానమంత్రి తిమజాతీయ సహాయనిధినుంచి రూ. 15,000 లు విరాళంగా ఇచ్చారు. ప్రధానమంత్రి ఇంతకుముందు రూ. 15,000 లు ఇచ్చారు.

* * *

తెలుగుభాషా సమితి సానుభూతి

మద్రాసు, డిసెంబరు 16 "ఆంధ్ర రాష్ట్రి సత్వర సాధనకై ఆమరణ నిరశనదీక్ష బూని 58 వ దినమున ఆత్మార్పణ గావించిన శ్రీ రాములుగారి పవిత్రాత్మపట్ల భక్తి గౌరవ సూచకముగా తెలుగు భాషా సమితి, విజ్ఞాన సర్వస్వ కార్యాలయములను నేడు పూర్తిగా మూసివేయడమైనది.

* * *

పిల్లల చిత్రలేఖన ప్రదర్శనం

జాతీయ చిత్రప్రదర్శనశాల ప్రథమ వార్షిక దినోత్సవం 1952 జనవరిలో జరుపబడుతుంది రాష్ట్రంలోని బడి పిల్లలు చిత్రించిన చిత్రలేఖనములు ఆరోజున-ప్రదర్శింపబడుతిని, వయస్సు గ్రూపులను బట్టి ఉత్తమ చిత్రాలకు బహుమతులు ఇవ్వబడుతిని. తమ తమ బడులలోని పిల్లల నుంచి చిత్రపటాలను సేకరించి వాటిని ఎగ్మూరు (మద్రాసు) గవర్నమెంటు మ్యూజియం మూపరేంటెండెంటుకు పంపవలసిందిగా ప్రభుత్వం రాష్ట్రంలోని స్కూళ్ల అధికారులందరినీ కోరింది 1952 డిసెంబరు 24 వ తేదీలోగా ఈ చిత్రపటాలు గవర్నమెంటు మ్యూజియం మూపరేంటెండెంటుకు చేరాలి.

* * *

మదరాసు సంగీత పరిషత్ రజతోత్సవ సంగీత సమావేశం

మదరాసు సంగీత పరిషత్ రజతోత్సవ సంగీత సమావేశమును మదరాసు గవర్నరు శ్రీశ్రీప్రకాశాగారు డిశెంబరు 19వ తేదీ హార్గం సైలాపూరు శ్రీ సుందరేశ్వర మహాలులో ప్రారంభించటానికి దయతో అంగీకరించియున్నారు. ఈ మహా సభకు శ్రీ కారైకుడి సాంబశివయ్యర్ గారు అధ్యక్షత వహిస్తారు. ఈ సంగీత సమావేశ వ్యవధి పదర్చుమున యీ నెల 19 నుండి జన 1వ తేదీ వరకు ప్రతిరోజూ మూడు కచ్చేరీలు జరుగుతవి. సంగీత శాస్త్రలక్షణాలు గూర్చి నిపుణుల చర్చలు పి. యస్. హైస్కూలులో జరుగుతవి.

* * *

తపాలా తంతి టెలిఫోను సంబంధాలకు ఆటంకం

మదరాసు డిశెంబరు 16: విజయవాడలోను యితర స్థలాలలోను అక్కడ ఘనికంగా అల్లర్లు జరుగుతూ ఉండే దానివల్ల ఆ ప్రాంతాలకు వెళ్ళవలసిన వియును అక్కడ నుండి రావలసిన వియును టపా, తంతి టెలిఫోను సంబంధాలు చాలా ఆలస్యమాతున్నవని యీవాళ పోస్టుమాస్టరు జనరలు ప్రకటిస్తున్నారు.

* * *

స్థానిక సంస్థల ఉద్యోగుల కుటుంబాలకు వైద్యసౌకర్యాలు

మదరాసు, డిశెంబరు 16: మదరాసు ప్రభుత్వంవారు రూ 300 అందుకు తక్కువగా స్థానిక సంస్థలలో జీతాలు పొందే ఉద్యోగుల కుటుంబాలకు 1952 ఏప్రిల్ 1వ తేదీనుండి నాన్ గెజిటెడ్ ఉద్యోగస్థులకు కొనగిన ఉచిత వైద్య సౌకర్యాలు వర్తింప చేయమని ఉత్తరవు చేసియున్నారు.

కుటుంబం అంటే భార్య స్వంత బిడ్డలు (దత్తత తీసుకొన్న కుమారునితో సహా) యీ కుటుంబంమీద ఆధారపడే సవతి బిడ్డలని ప్రభుత్వం నిర్వచనం కొనసాగియున్నది. ఈలాంటి సౌకర్యం వర్తించే వారిమండి 1952 ఏప్రిలు 1వ తేదీ తరువాతి వసూలు చేసిన అసుపత్రి రుసుములు అట్టి వారికి వాపసు చేయమని మెడికల్ సర్వీసుల డైరెక్టరు కోరబడివారు ఖరీదుచేసే మందుల నిమిత్తం కూడా ఎట్టి డబ్బు వసూలూ చేయకూడదని కూడా ఉత్తరవు చేయబడి యున్నది.

* * *

కృష్ణాజిల్లా హిందీప్రచారక మండలి

1958 జనవరి 2, 3, 4, తేదీలలో కృష్ణాజిల్లా హిందీ ప్రచారక మండలి వార్షికోత్సవసభలు విద్యావనం పామర్రులో జరుగగలవు విద్యామంత్రి యం. వి కృష్ణారావు, వాగ్గేయకారుడు పత్యేబాలాయణగారలు వస్తారు. విద్యార్థులకు హిందీలో వక్తృత్వ పోటీలు జరుగుతాయి. మధ్యమ, రాష్ట్ర విద్యార్థులకు ప్రదేశరుసుం ఆరిలు, ప్రవేశిక, విశారద, విద్యార్థులకు రు 1 ఈ నెల 25వ తేదీలోగా ప్రవేశిగుం 'కార్యార్థి, హిందీ ప్రచారకమండలి, గొల్లపల్లి పోస్టు, కృష్ణాజిల్లా' కు పంపాలి.

తుంగభద్ర ఎగువకాలవ

శ్రీ టి. టి. కృష్ణమాచారితో సంజీవరెడ్డిగారి చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, స్టేట్స్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ నీలం సంజీవ రెడ్డిగారున్నూ, కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజలింగప్పగారున్నూ ప్లానింగ్ కమీషను సభ్యుడు శ్రీవి టి. కృష్ణమాచారిగార్ని కలుసుకొని తుంగభద్ర ఎగువకాలవ కూడా నిర్మాణం అయితేగాని రాయలసీమ తుంగభద్రా ప్రాజెక్టువల్ల పొందవలసినంత ప్రయోజనాన్ని పొందజాలదని చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డిగారు ఇదివరకే ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూను కలుసుకొన్నారు.

బళ్లారి జిల్లాబోర్డు తీర్మానం

బళ్లారి, డిశెంబర్ 16: తుంగభద్రా మెట్టకాల్వ స్కీమును వెంటనే ప్లానింగు కమీషన్ నివేదికలో చేర్చి, కృష్ణా, గోదావరి నదుల స్కీములకు ముందే దానిని ఆచరణకు గైకొనవలసినదనీ, దీనికగు ఖర్చు రూ. 9 కోట్లే అయినను, చిరకాల క్షామ పీడితమైన ప్రదేశమునకిది శాశ్వత నివారణోపాయమగునను, మెట్టకాల్వ పొరుదలకై తుంగభద్రాప్రాజెక్టు డ్యాంలో నిర్మాణ మప్పుడే ముగిసినది గనుకను, ఆలస్యము చేయుట అక్రమమనియు, బళ్లారి జిల్లా బోర్డు పనూ పేశంలో, నిన్న అవసర తీర్మానము ఏకగ్రీవంగా మంజూరయ్యెనను అధ్యక్షుడు సహించిన వై మహాఖిలేశ్వరప్ప ఎం ఎల్. సి, గారు తీర్మానమును ప్రతిపాదించుచు, ప్లానింగు కమిటీ నివేదికలో యీ స్వల్ప ఖర్చు అయ్యే క్షామనివారణపు మెట్టకాల్వను గురించి చేర్కొనబడకుండుట శోచనీయమనిరి. ఇంతకన్నా ఎన్నో రెట్లు ఖర్చెక్కువయ్యే కృష్ణా ప్రాజెక్టులు ముందుగా ప్రారంభిస్తే, తుంగభద్రానది కృష్ణకు పాయకావున, యీ మెట్టకాల్వ ప్రణాళిక శాశ్వతంగా బాయిదా వేయబడవచ్చునని భీతిని వ్యక్తపరచిరి.

ఈ జిల్లాలో క్షామనివారణపు రోడ్డు పనులకింకా రూ 3 లక్షలను మంజూరు చెయ్యబడలేనని, జూన్ లో పూనలు కురిసేవరకూ యీ పనులను జరిపించవలసిన అవసరముండును కావున, వచ్చే ఏప్రిల్ మాసంలో వేరే మొత్తంకూడా మంజూరు చెయ్యబడలని వస్తుందనీ, మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరొక అవసరతీర్మానము ఏకగ్రీవంగా కావింపబడెను.

ఆశియా దేశాల్లో ప్రజల జీవనప్రమాణాభివృద్ధి

సమితి సలహాదారు సూచనలు

మద్రాసు, డిసెంబరు 15: ఆశియా దేశాలలో జీవన ప్రమాణము వృద్ధి అవుటకు జనాభా పెరుగుదలను అరికట్టుట చాల అవసరమని ఐక్య రాజ్య సమితి దూరప్రాచ్య ప్రాంతీయ సహాయ సంఘసేవ సలహాదారుడు డా॥ జె ఎఫ్. బల్గారా అంతర్జాతీయ సంఘసేవక మహాసభలో "జీవిత ప్రమాణము" గురించి ప్రసంగిస్తూ చెప్పారు. బ్రిస్టల్ విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ప్రొఫెసరు టోమర్ విలియమ్సు అధ్యక్షత వహించారు.

జాతీయ సంపద సమానముగ పంపిణీ అయినప్పుడుగాని అభివృద్ధి జీవిత ప్రమాణమును పెంపొందించుటకు తోడ్పడదనికూడ వారన్నారు.

"జీవిత ప్రమాణముల నేటి పాశ్చాత్యభావము ఆశియాదేశాలలో, ఒక్క జపానులో తప్ప, అనేక దేశాలలో జీవనప్రమాణ స్థాయిని తెలుసుకొనుటకు సాధనసంపత్తి లేదు వివిధ దేశాలలోని వ్యక్తుల పగటు ఆదాయం చూస్తే పారిశ్రామిక ముగవృద్ధి అయిన దేశాలకు ఆదాయం, జీవిత ప్రమాణం విజ్ఞానస్థాయి మొదలయిన విషయాలలో చాల అంతరం కనిపిస్తున్నది. కుటుంబానికి తిండి, బట్ట, వసతే గాక ఆరోగ్య, వైద్య సహాయము, విద్యా సౌకర్యాలు, సాంఘిక రక్షణ అవసరమవుతుంది కుటుంబ రక్షణకు సాంఘిక రక్షణ చర్యలు కూడ చాల అవసరం. దూర ప్రాచ్యంలోని 117 కోట్ల జనాభాలో 80% కు సరిపడ వైద్య సౌకర్యాలు గురించి తెలియనే తెలియదు. సంఘ సేవవలన జీవన ప్రమాణం పెరుగుతుందిగాని అవసరాలలో తక్కువగవున్నాయి. కనుక గ్రామాభ్యుదయ కార్యక్రమం శిక్షితులయిన కార్యకర్తలద్వారా జరుగుట అవసరం. ఈ విషయంలో ధనవంతులైన పశ్చిమ దేశాలు ముందుకు వచ్చి బడుగుప్రాంతాల ప్రజల జీవనప్రమాణము పెరుగుటకు అవసరము సహాయం చేయాలి" అని డాక్టర్ బల్గారా విజ్ఞప్తి చేశారు.

లెస్టర్ ఆర్ గ్రాంగర్ "మానవుని ప్రాతిపదిక అవసరాలు" అనే విషయమై మాట్లాడుతూ ప్రస్తుతము జీవన పరిస్థితులు పూర్వకాలంలో ఇంగ్లీషు రాజుల హయాములో రైతుల స్థితికన్న హీనముగ వుండనీ నాగరికతా సౌకర్యాలు అందరికీ సమానముగ లభించుట లేదనీ అన్నారు.

"మనిషికి ముఖ్యముగ కావలసింది తిండి, బట్ట, వసతి వైద్య విద్యా సౌకర్యాలు ప్రపంచంలో పరిమంది పరియైన తిండిలేక గండ వంతులమంది నిరక్షరాస్యతవల్ల బాధ పడుతున్నారు. తిండిలేక బాధపడేవారిలో చాల మంది నిరక్షరాస్యులలో వుంటారని, వారన్నారు.

మధ్యాహ్నం మహాసభకు పంబంధించిన కమిషన్ల సమావేశం జరిగింది పాయంత్రం వివిధ గ్రూపులమధ్య చర్చలు జరిగాయి తెలుగాతి ప్రతినిధులు గిండీ రాజభవనంలో గవర్నరు విందుకు వెళ్ళారు.

టైప్‌రైటింగు, షార్టుహాండు పరీక్షలు

అక్టోబరు ఫలితాలు

మద్రాసు, డిసెంబరు 16: గత అక్టోబరులో మద్రాసు ప్రభుత్వం వారు జరిపిన వివిధ టెక్నికల్ పరీక్షలలో ఈ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులైనారు:—

షార్టుహాండు (ఇంగ్లీషు)- లోయర్ - గ్రేడ్

మొదటి తరగతి

విశాఖపట్నం: 75 మాత్రము.
రాజమహేంద్రవరం: 490 మాత్రము.
చిత్తూరు: 1832 మాత్రము.
మద్రాసు: 2871 8020.

రెండవ తరగతి

విశాఖపట్నం: 120 207 208 210
కాకినాడ: 451 54 58
రాజమహేంద్రవరం. 492 94 571 604 606
ఏలూరు: 734 మాత్రము.
విజయవాడ: 998 1008.
గుంటూరు: 1205 1269.
నెల్లూరు: 1336 1340.
బళ్లారి: 1573 1632
చిత్తూరు: 1768 1831.
వేలూరు. 1841 42 43 44 46 1938 2007 08 09
మద్రాసు: 2153 54 55 56 2212 13 14 15 17 18 19 21 22 26 2228 30 33 36 38 2370 72 73 74 77 2419 21 25 2447 48 2451 53 54 55 89 91 2509 10 12 13 2581 2604 05 2644 2686 87 90 95 98 2765 69 71 74 75 80 2821 22 23 25 29 2885 86 88 90 2916 50 85 86 87 3010 18 3021 22 3085 3120 3122 27 29 3161 64 3193 94 98 3203 10 11 13 3308 09 10 11 12 14 38 60 73 74 75 77 3418 3427 29 31 34 35 36 38 39 40 41 72 3500 01 02 26 27 29 3623 32 34 41 3658 3690 91 96 97 3738 40 3787 3828 3903 04 05 14 15 21 3941 43 45-A 46 47 52 54 56 61 67 72

షార్టుహాండు (ఇంగ్లీషు) - హయ్యర్

విశాఖపట్నం: 218 మాత్రము
రాజమహేంద్రవరం. 551 మాత్రము
విజయవాడ. 863 మాత్రము
చిత్తూరు: 1827 మాత్రము
వేలూరు: 1848 2010.
మద్రాసు: 2096 2241 46 47 52 54 55 57 2583 84 2610 2703 83 86 90 2838 40 43 2940 44 3026 3214 15 16 3317 18 3588 3699 3830 3981 83 84 86 94 4001 06 and 4082-C.

షార్టుహాండ్ (తెలుగు)- లోయరు గ్రేడ్

రెండవ తరగతి: (రాజమహేంద్రవరము) 552 565 (బందరు) 822 23 24 25

షార్టుహాండ్ (తెలుగు)- హయ్యర్

రెండవ తరగతి (అనంతపురం) 1519 మాత్రమూ.

టైపురైటింగు (ఇంగ్లీషు) లోయర్ గ్రేడ్

బరహంపురం: 3 11 16 18 19 24 26 28 30 31 36.
శ్రీకాకుళం. 39 40 41 42 43 44 45 47 48 49 50 52 53 57 59 63.
విశాఖపట్నం: 70 74 75 79 80 81 82 83 84 85 86 95 97 107 112 117 122 125 131 133 140 143 147 149 151 155 156 157 158 163 165 166 167 170 171 172 185 188 190 192 197 199 200 201 222 224 240 258 58A.
కాకినాడ: 258 62 63 65 70 72 74 76 77 89 93 95 99 300 4 9 12 20 23 24 29 30 31 53 55 56 67 70 71 76 77 78 79 82 83 84 85 86 87 91 92 93 94 95 407 21 22 33 37 39 40 41 42 45 47 48 65 68 73 74 75 83.
రాజమహేంద్రవరం 497 501 6 11 13 14 24 31 32 33 36 39 40 54 60 63 64 65 75 77 78 80 81 84 87 96 98 99 602 19 21 27 29 35 46 49 50 56 64 78.
ఏలూరు. 684 94 95 97 704 7 8 11 13 18 24 28 30 38 43
మచిలీపట్నం. 746-ఎ 47 48 50 55 56 59 92 804 6 7 8 13 15 18 33 36 40 55 56 59.
విజయవాడ. 865 66 67 77 80 93 95 98 900 3 4 7 9 910 12 13 14 28 33 42 46 48 55 56 59 63 64 67 69 70 79 82 83 87 91 1004 5 9 17 18 20 24 25 27 42 43 45 46 53 55 56 65.
బాపట్ల: 1969 69 70 74 75 76 80 95 96 98 1100 2 3 10 20 24 26 30.
గుంటూరు.-1136 37 38 41 47 51 54 55 57 80 81 82 86 88 89 90 94 05 97 1208 9 13 14 15 19 22 23 33 36 38 46 48 51 68 69 70 72 84 85-బి 85-సి 85 ఎఫ్.
నెల్లూరు: 1289 93 94 95 97 98 1300 9 11 13 14 15 16 27 28 29 38 41 43 44 45 46 50 51.
కర్నూలు -1355 59 61 63 64 80 84 87 97 1403 7 9 10 20.
అనంతపురం..-1422 24 25 27 28 30 31 37 41 42 43 45 58 59 60 61 63 64 66 68 69 72 89 92 96 1513.
బళ్లారి-1528 29 31 34 35 38 39 40 42 48 51 52 55 59 61 75 78 79 81 1602 16 17 21 33 39
కడప:-1646 48 55 56 57 58 62 64 68 85 94 *
చిత్తూరు:-1701 5 6 8 10 13 15 16 20 23 25 26 27 30 31 32 41 43 44 45 46 51 75 77 78 79 80 81 83 84 86 88 90 94 96 99 1800 14 16 24 32 34 35 36 38.
మద్రాసు:-2027 30 31 34 35 41 42 43 47 48 49 55 56 57 65 66 72 73 82 86 98 2100 1 3 4 5 7 8 9 10 11 14 17 18 20 23 24 25 26 29 31 32 33 34 59 61 62 63 64 65 66 68 75 79 80 81 83 85 86 88 89 2226 32 33 36 37 58 59 60 64 65 67 68 69 70 73 74 75 76 78 80 83 85 86 87 88 91 95 98 2301 2 8 9 13 14 15 16 17 41 43 44 45 46 47 49 50 51 52 54 55 65 66 78 80 81 83 84 85 86 88 89 90 92 93 95 96 2400 1 2 3 4 5 6 27 28 30 31 33 35 54 55 56 57 60 61 63 70 71 93 98 2501 2 4 4 ఎ 14 15 16 18 19 21 21-ఎ 22 24 25 26 28 29 30 33 34 37 38 39 44 46 46-ఎ 47 49 50 51 65 66 67 69 70 72 73 74 75 85 88 89 91 95 96 2597 2608 09 12 13 16 18 19 20 21 24 32 33 35 36 40 50 51 52 55 56 58 59 62 64 66 67 68 74 97 98 2707 08 11 12 17 19 20 21 22 27 28 31 32 33 34 35 41 42 43-A 44 45 46 48 75 76 77 78 79 94 96 97 99 2800 01 02 03 06 07 08 09 10 11 12 13 14 15 16 29 30 48 49 50 55 57 59 61 62 63 64 65 66 68 69 70 71 89 91 92 96 99 2900 06 07 08 16 17 18 20 21 24 25 26 27 28 29 32 41 45 53 54 55 56 57 58 60 61 62 63 64 65 66 72 75 76 79 95 3002 04 05 07 19 20 22 29 31 32 34 36 37 38 40 41 42 43 45 47 48 49 57 59 60 89 90 91 92 93 94 95 96 98 3100 01 05 06 26 27 31 33 36 38 39 40 44 64 67 69 70 73 74 75 76 77 87 88 3204 05 10 13 18 18 19 20 21 23 25 26 27 29 30 31 33 34 35 36 37 38 39 40 42 44 45 46 48 50 52 54 55 56 58 61 62 65 66 67 68 72 73 74 75 76 77 3301 11 12 13 14 19 21 22 23 24 25 26 43 44 47 49 63 79 80 82 85 86 90 91 92 95 97 3400 1 17 27 28 29 30 31 32 33 45 48 50 53 54 55 58 61 63 64 65 66 67 68 70 74 75 77 80 82 83 84 87 90 91 92 93 94 96 3501 4 5 7 8 9 10 12 14 15 16 17 26 27 28 34 35 38 39 40 41 42 43 44 45 46 47 48 50 51 52 53 55 58 59 60 62 65 66 66-ఎ 68 69 70 84 88 89 90 95 96 3601 4 8 10 11 13 14 16 17 18 19 34 35 38 45 47 48 50 62 64 65 68 69 70 72 73 75 78 79 97 3702 3 6 7 8 9 10 11 12 13 15 16 17 19 20 21 22 23 39 40 42 44 46 47 49 50 51 53 58 60 61 64 65 66 67 72 74 75 76 77 78 79 80 85 86 87 89 90 92 96 97 98 99 3800 3 4 5 7 30 31 35 36 38 40 41 42 43 44 54 59 61 62 65 68 71 72 78 75 76 81 82 83 91 92 3905 9 20 24 35 37 38 72 4017 20 21 22 23 25 26 27 28 30 31 32 33 34 35 37 38 40 44 47 48 49 52 82-బి 82-G 82-హెచ్.

టైప్‌రైటింగు (ఇంగ్లీషు)- హైయర్

శ్రీకాకుళం: 65 మాత్రము.
విశాఖపట్నం: 87 102 03 37 38 60 78 80 203 29 33 44 50.
కాకినాడ: 284 340 44 48 64 99 417 18 52 71 78 81.
రాజమహేంద్రవరం: 547 605 54 70
ఏలూరు: 736 మాత్రము.
బందరు. 787 797 811 819 830 31 46 48 54 57 58.
విజయవాడ. 873 75 917 18 50 60 61 62 95 96 1001 02 15 23.
బాపట్ల. 1081 84 85
గుంటూరు. 1133 1202 25 26 45 55 57.
నెల్లూరు: 1304 06 07 19 30 32 33.
కర్నూలు - 1374 75 76 77 88 1414
అనంతపురం:- 1448 49 52 1517.
బళ్లారి.- 1526 66 67 68 70 74 85 88 90 94 96 97 1631 36 41.
కడప - 1671 73 79 81 96 98
చిత్తూరు.- 1753 54 55 58 60 61 68 72 1801 2 5 6 29 *
మద్రాసు- 2088 90 94 2139 40 41 42 43 44 45 47 48 90 93 96 97 2201 3 4 6 7 38 2318 21 22 23 26 27 28 29 32 33 36 37 39 42 59 60 67 77 2408 9 13 14 16 39 46 76 77 79 80 81 82 84 85 92 2552 54 57 58 59 60 62 63 80 2627 30 31 44 76 79 81 82 83 85 99 2703 49 50 52 53 60 63 81 2818 72 73 74 76 77 78 79 81 2911 33 35 36 37 38 43 67 68 69 71 80 3066 72 75 76 78 80 3107 12 17 29 46 48 49 50 52 57 58 73 79 80 81 90 3280 98 95 96 3318 29 53 56 57 58 71 78 3403 7 9 10 11 13 14 19 21 22 23 24 25 88 98 99 3502 13 19 29 33 71 73 79 80 81 91 92 3641 71 81 82 84 87 88 98 3726 27 28 29 31 41 88 3813 15 16 17 18 19 51 53 79 84 95 98 99 3912 13 32 73 4054 56-ఎ 59 60 62 64 67 71 73 75 82-ఇ.

తెలుగుటైప్‌రైటింగ్ - లోయరు

కాకినాడ: 306 349 369
రాజమహేంద్రవరం: 562 64 620 69
మచిలీపట్నం: 780 మాత్రము.
విజయవాడ: 870. మాత్రము.
గుంటూరు: 1258 మాత్రము.

తెలుగుటైపురైటింగు-హైయర్

కాకినాడ: 288 290 343
రాజమహేంద్రవరం: 565 69 72 625
మచిలీపట్నం. 767 788.
విజయవాడ: 890.

కెన్యాలో శాంతిభద్రతల రక్షణకు రాష్ట్రపాలకులకు విశేషాధికారాలు

బ్రిటిష్ ప్రభుత్వ విధానం నిరసిస్తు కామన్సులో కార్మికపక్ష సభ్యుని తీర్మానం

నైరోబీ, డిశెంబరు 16: కెన్యాలో శాంతి భద్రతల రక్షణ నిమిత్తం భవనాలను, భూములను వశంచేసుకొనే అధికారాన్ని ఒకదాన్ని కొత్తగా కెన్యాలోనివివిధరాష్ట్రాల కమిషనర్ లకు నేడు ప్రసాదించారు.

కెన్యాలో 8 రాష్ట్రాలు, మూడు జాతుల ప్రాంతం, వేరే అధికారాన్నిగానూ వున్నాయి.

నాకూరు అనే చోటికి 30 మైళ్లదూరంలో వున్న ఒక కైకుయా ప్రాంతం మీద పోలీసులు వాడివేసి 68 మంది ఆఫ్రికన్‌లను అరెస్టు చేశారు. ఒకచోట ఉద్దేశ్యంగా మీదపడిన పోలీసులకు కైకుయా తెగవారు కత్తులు పుచ్చుకొని, గట్టిగా బుద్ధిచెప్పారు. నాయూకీ అనే చోట ఏమో చిల్లర నేరాలు ఆరోపించి 26 మంది ఆఫ్రికన్‌లను పోలీసులు డిటెయిన్ చేశారు. కైకుయా తెగవారిని విచారించి ఒకొక్కరికి తెల్ల మేజస్ట్రేట్లు 10 సంవత్సరాల కఠినశిక్ష విధించారు మరో ఏడుగురికి ఏడేసి సంవత్సరాలు శిక్ష విధించారు. హేకెన్ జాన్ అనే ఒక ఉద్యోగిని హత్య సందర్భంలో పోలీసులు ఇంకా వ్యక్తిని పట్టుకున్నట్లు తెలుస్తున్నది.

మొంబాసాలో 16 మంది కైకుయు జాతివారిని విచారించి ఆరేసి సంవత్సరాలు కఠినశిక్షలు విధించారు. ఈ మొంబాసా నైరోబికి మీదంగా ఎక్కడో మూడువందల మైళ్లదూరంలో వుంది.

కెన్యాలో ఏర్పడిన పరిస్థితిని పర్యటాటు చేయడం విషయమై బ్రిటిషు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ కార్మిక పక్షం తరఫున బ్రిటిషు పార్లమెంటులో జేమ్సు గ్రిఫిత్స్ ఒక తీర్మానాన్ని తెచ్చారు. మాన్ మాన్ ఉద్యమాన్ని అణచడం సబబే అయినా, కెన్యాలో పరిస్థితులు నల్లవారికి, తెల్లవారికి మన్యా విరోధాన్ని, పగను తెచ్చేవిగా వుండరాదని ఆయన ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇచ్చినఉపన్యాసంలో చేర్కొన్నారు. కెన్యా ప్రభుత్వానికి విస్తృత అధికారాలు ఇవ్వడం, ఆ అధికారాలతో వారు ఒక్క నల్లజాతి జనాన్ని అణుస్తూవుండటం, ఇవ్వన్నీ అసందర్భంగా ఉన్నాయన్నారు. కెన్యా ప్రజలుదుర్భరమైన దారిద్ర్యంలోపడి అనేక కష్టాలకు లోనౌతున్నారు. దీనికి తోడు రంగుభేదం ఒక అసహ్యంగా అనులులోవుంది వీటి అన్నింటిని పర్యటాటు చేయడానికి బ్రిటన్ పూనుకోవాలి. ప్రజలనుఅణచడం ఒక్కటే బ్రిటన్ బాధ్యతకాదు. ప్రజలను బాగు చేయడంగూడా బ్రిటన్ బాధ్యతేనని అయిన అన్నారు. పోతే ఇక బ్రిటిషు ప్రభుత్వం ఆఫ్రికన్ నాయకులు ఎడల అనుసరిస్తున్న వైఖరిని, కెన్యాప్రభుత్వం సమిష్టి శిక్షలు విధిస్తూవుంటే చూస్తూ పూరుకుంటూ వుండటాన్నిగూడా గ్రిఫిత్స్ విమర్శించారు ఆఫ్రికన్‌లను వారి నాయకుల ద్వారానే మనం కట్టుకోవలసి వుంటుంది. అప్పుడక్కడ మనమేమైనా చేయగల్గుతాం ఇప్పుడు మనంచేస్తున్న పనులు ఆట్టి సహకారానికి దోహదం ఇవ్వడంలేదు అని గ్రిఫిత్స్ అన్నారు.

కెన్యా గవర్నరు ధర్మపన్నాలు

కెన్యా గవర్నరు సర్ ఎల్విన్ చారింగ్ అచ్చటి పరిస్థితులను వివరించడానికి నేడు లండన్‌కు వచ్చేసివుండి, పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఆఫ్రికన్‌లను అణచడానికి సమిష్టిశిక్షలు వేయడంతప్ప వేరే ఇంకోమార్గం ఏమీ లేదని పేర్కొన్నారు. కెన్యాలో మాన్ మాన్ వారు ఎక్కువగా ఆఫ్రికన్‌లనే సంహరిస్తారని, తెల్లవారిని, ఆసియా వాసులను కొద్దిమంది మాత్రమే సంహరిస్తారని గూడా ఈయన చెప్పారు

టోరీ విధానానికి కామన్సు ఆమోదం

ఇక ఇంతకీ కెన్యాలో టోరీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నేడు ఆమోదించింది. కార్మికపక్షం తెచ్చిన తీర్మానాన్ని 28 వోట్లు తేడాతో ఓడించి, ప్రభుత్వం విధానాన్ని ఈ సభ రక్షించింది. తీర్మానానికి అనుకూలంగా 278 ఓట్లున్నూ, ప్రతికూలంగా 301 ఓట్లున్నూ వచ్చాయి.

త్వరలో ఉన్నత న్యాయాధికారి రాక

(1-వ పేజీ తరువాయి)

న్నట్లు ఇక్కడ విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం గురించి ఇటీవల కేంద్ర మంత్రులు కొందరితో చర్చించినఆంధ్రకాంగ్రెసు ప్రముఖులు కోరు రాష్ట్రం అందరూ అనుకుంటున్న దానికంటే త్వరలోనే ఏర్పడే అవకాశంవుందని అన్నారు. శ్రీరాములుగారి మరణాంతరం ఆంధ్ర జిల్లాల్లో ప్రజ్వరిల్లిన విధ్వంసక చర్యలు మాత్రం ఇక్కడ రాష్ట్రనిర్మాణం కొరకుకృషి చేస్తున్న వారికి చాలా అందోళనను కల్గిస్తున్నది.

ప్రధాన మంత్రి నెహ్రూ ఈనెల ఖరున తిరువనంతపురం వెళ్ళనున్నారు. అరిగి ఢిల్లీ వచ్చే సమయంలో వారు మద్రాసులో ఆంధ్ర రాష్ట్ర తక్షణ నిర్మాణానికి తీసుకొనవలసిన చర్యలను గురించి మద్రాసు ముఖ్య మంత్రితో చర్చించే అవకాశం లేకపోలేదు.

సరిహద్దు సంఘస్థాపనకు రాజాజీతో నెహ్రూ సమాలోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సరిహద్దులను నిర్ణయించే నిమిత్తం సరిహద్దుసంఘాన్ని ఏర్పాటు చేసేనిమయమై ప్రధాని నెహ్రూ, మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తున్నదని కలకత్తాపత్రిక 'స్టేట్స్‌మన్' ఢిల్లీవిలేఖరి తెలియజేస్తున్నాడు ఈ సంఘ కర్తవ్యాలను తీర్మానం చేసే నిమిత్తం ఒక హైకోర్టుజడ్జీని కేంద్ర ప్రభుత్వం నియమించే విషయమై ప్రధాని నెహ్రూ కిందటివారం రాజాజీ సమ్మతిని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై మద్రాసు ముఖ్యమంత్రి కొన్ని సూచనలను పంపినట్లూ, వాటిని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లూ తెలుస్తున్నది.

మద్రాసు ఆర్థిక మంత్రి అభిప్రాయం

మదరాసు డిశెంబరు 17: ఆర్థిక మంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యం ఇవ్వాళ విలేఖరులతో మాట్లాడుతూ ఇండియా ప్రభుత్వం నుండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భమున జడ్జినియామకము గురించి ఏమీ తెలియలేదని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం గురించి తీసుకొనవలసిన చర్యలు గురించి విచారించి నివేదించుటకు సుప్రీంకోర్టు జడ్జిని గాని, సీనియర్ హైకోర్టు జడ్జిని గాని నియమిస్తూ ఇండియా ప్రభుత్వం త్వరలో ప్రకటించ నున్నదని వచ్చిన వార్తగురించి అడుగగా మంత్రిగారు పై విధముగ చెప్పారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

మదరాసు డిసెంబరు 17: ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు మొదట వేసుకున్న కార్యక్రమం అనుసరించి తంజావూరు జిల్లాలో పర్యటించి 19వ తేదీ ఉదయానికి తిరిగి వస్తారు. అయితే ఎప్పటికప్పుడు శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణానంతరం ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులు గురించి తెలియ జేస్తున్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు ఇవ్వాళ రాయలసీమ నుండి తిరిగివచ్చి మంత్రులకు నివేదిక సమర్పించారు.

ఢిల్లీకి ప్రకాశంగారి ప్రయాణం

మద్రాసు, డిశెంబరు 17: టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం విషయమై త్వరలో చర్యలు తీసుకొనే సూచనలు కనిపిస్తూన్నందున భారత ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూతో సంప్రదింపులు జరపడానికి ఇవాళ రాత్రి విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. పండిత నెహ్రూ ఈ విషయంలో మాట్లాడటానికి ఢిల్లీ వెళ్లదలచామని ప్రకాశంగారు చెప్పుతున్నారు. పెద్దలైన మధ్యవర్తులు కొందరు సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లుల తెలుస్తోంది ఇవాళ ఉదయం స్వామి సీతారాం, స్వామి వెంకటాచలంచెట్టి బులుసు సాంబమూర్తిగారలతో ప్రకాశంగారు ఢిల్లీ ప్రయాణాన్నిగూర్చి సంప్రదింపులుజరిపారు

'ప్రకాశంపంతులుగారు ఢిల్లీ వెళ్లుతున్నారు అని స్వామి సీతారాం ఆంధ్రపత్ర



ఆంధ్రరాష్ట్రంకోసమై అలమటించి అలమటించి అసువులు బాసిన పొట్టి శ్రీరాములుగారి భౌతిక దేహంయొక్క మహాప్రస్థాన దృశ్యాలు. కుడివైపు: మైలాపూరులోని శ్రీ సాంబమూర్తిగారి యింటినుండి ఊరేగింపు బయలుదేరటం; ఎడమవైపు: రాయపేట పోలీసు స్టేషనుకు సమీపించేటప్పటికి సంఘటితమైన ప్రజా సమూహం

"శ్రీరాములు నిర్యాణంతో ఆంధ్ర చరిత్రలో కొత్తశకం ప్రారంభమైంది"

"రాష్ట్రసాధనకు ఆయనచూపిన అహింసా మార్గాన్ని అనుసరించాలి"

దహనసంస్కారాల అనంతరం జరిగిన సభలో ఆంధ్ర ప్రజానీకానికి శ్రీ ప్రకాశంగారి ఉద్బోధ

మద్రాసు, డిసెంబరు 17 "గాంధీగారి సిద్ధాంతాలు తమకోసమే మట్టి అయిపోయాయనుకుంటున్నాం మనం అట్టి సమయంలో పొట్టి శ్రీరాములుగారు తాను న్యాయమూ, ధర్మమూ అని నమ్మిన ఆదర్శంకోసం, సత్యాహింసలకు పునః ప్రాణప్రతిష్ఠచెయ్యడంకోసం ప్రాణాన్ని అర్పించాడు. ఆయన బ్రతికివుండగా పండిత నెహ్రూ ఆయన ఉద్దేశ్యాన్నిగ్రహించి న్యాయం చెయ్యలేకపోయాడు. నెహ్రూ బుద్ధిమంతుడు. తెలివైనవాడు. ఇప్పటికైనా తనతప్పును సరిదిద్దుకొని సవ్యంగా వ్యవహరిస్తాడని నాకు ఇంకా ఆశపోలేదు. మనం కొన్నాళ్ల చూచి ఏమీజరగకపోతే మనముందు కార్యక్రమాన్ని నిర్ణయించుకుందాము. గతంలో మనమంతా ఎన్నోసార్లు అలుచేసి, నేరాలు, అపరాధాలుచేసి, శ్రీరాములు చితిదిగ్గిర అయినా అతను ఏ ఆదర్శాలపోసమైతే ప్రాణాన్ని బలి యిచ్చాడో వాటికోసం ఒక్కమాటమీద నిలబడి ఒక్కతాడుమీద వరుద్దామనే ప్రమాణం చేద్దాము" అని టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిన్నరాత్రికెన్యకావరమేశ్వర ధర్మసంస్థల శ్మశానంలో పొట్టి శ్రీరాములుగారి భౌతిక దేహ దహన సంస్కారాల అనంతరం మాట్లాడుతూ చెప్పారు.

ప్రకాశంగారు సెంట్రల్ స్టేషను దగ్గిర ఊరేగింపులో చేరారు. బులుసు సాంబయ్యగారి, తెన్నేటి విశ్వనాథం, మోతే జానకీరామారావు, తెన్నేటి బలపతి రావు, ఎర్నేని సుబ్రహ్మణ్యం, డాక్టరు రంగయ్యనాయుడు, ఎస్. ఆర్ నుప్త ప్రభృతులు, అనేకమంది జనం దహన సంస్కారాలకు హాజరయ్యారు. పోలీసు బందోబస్తు బాగా జరిగింది

మంచిగంధపు చెక్కలతో అమర్చబడిన చితిపై శ్రీరాములుగారి దేహాన్ని పెట్టాక వారి సోదరుడు డాక్టరు రంగయ్య నుప్తగారు చితికి నిప్పు అంటించారు 'శ్రీరాములుకు జై' 'ఆంధ్ర రాష్ట్రానికి జై' అనే నినాదాలతో శ్రీరాములుగారి కళేబరం పంచభూతాల్లో కలిసి పోయింది.

ప్రకాశంగారి ప్రసంగం

ఆ సమయంలో ప్రకాశం పంతులుగారు ప్రక్కన ఉన్న పంచలో శ్రీరాములుగారి గౌరవార్థం చేరిన సన్నపెద్దలతో ఇల్లా ముచ్చటించారు

"శ్రీరాములుగారిని మనం దక్కించుకోలేక పోయాము. మన చేతుల మీదుగా మనం అతిన్ని చంపివేశాము. అతను చాలా గొప్పవాడు. 80 యేండ్లుగా గాంధీశిష్యుడుగా ఉన్నవాడు. గాంధీగారు పోయాక సత్యాహింసల అంటే వట్టిమాటల పాలయ్యాయని విచారించాడు. తాను న్యాయమూ, ధర్మమూ అని నమ్మిన ఆ సత్యాహింసలకు మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ చేయించాలని ప్రతిజ్ఞ చేశాడు. మనంలోమనం కొందూమిందూ అవుతూ దెబ్బలాడుకుంటూండగా ఆంధ్రరాష్ట్రానికి తన ప్రాణాన్ని బలిదానంచేసి మన అందరికి చక్కని గుణపాఠం చెప్పాడు.

"నేను ఉపవాసాలు అంటే నమ్మకం లేని పాడ్డి శ్రీరాములు ఉపవాసం వల్ల ఏమి సాధించవచ్చో తన ప్రాణాన్నే అర్పించి చూపించాడు, శ్రీరాములను దీక్ష మానేయమని మనంతా ప్రార్థించాము. అయితే అతను ఒక అదర్శం కోసం ప్రాణాలను అర్పించాడు. గాంధీగారు సుందరేశ్వరుని గురించి ఉపవాసం చేస్తే, ఇతను గాంధీ బోధించిన సత్యాహింసలకోసం బలిదానం అయ్యాడు"

"శ్రీరాములు ఎరుగుకు ఉపవాసం ఆరంభించాడో తెలుసుకోలేక కొందరూ తెలుసుకోలేక కొందరూ ఇందు వల్ల లాభంపొందాలని యత్నించారు మనుష్య ప్రకృతిలో అవకాశం వచ్చేసరికి, మోహం, కౌంతి, స్వార్థం ఇట్టేపిలిస్తే పైకి వస్తయి అతను అల్లాంటివాడు కాగు. అతను చీఫ్‌కమిషనరు రాష్ట్రం కావాలని ఉపవాసం మొదలుపెడితే మాకు నిర్వివాద ప్రాంతాలతోనే రాష్ట్రం చాలు' అని ముందుకు వచ్చారు కొందరు. పండిత నెహ్రూగూడా శ్రీరాములు ఎందుకు ఉపవాసం చేశాడో సరిగా తెలుసుకొని ఉండడు. తెలుసుకొని ఉంటే నిర్వివాద ప్రాంతాలతోనే రాష్ట్రం ఏర్పరచే విషయం ఆలోచనలో ఉండని అనడు"

"శ్రీరాములు ఎందుకు ఉపవాసం చేస్తున్నాడో వీరైతే ఢిల్లీల్లోగూడా నెహ్రూకు నేను చెబుతానని ప్రకటించా. అయితే ఇక్కడ శ్రీరాములు ప్రాణం అటూ ఇటూగా ఉంటే శ్రీరాములు కంటంలో ప్రాణం ఉండగా నెహ్రూ న్యాయం చెయ్యలేకపోయాడు. శ్రీరాములు చేసిన తపస్సు సామాన్య తపస్సు గాదు అతను సామాన్య మనిషీ గాదు"

"ఎవ్వరూ ఉపవాసం చెయ్యొద్దా? కి స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, పీఠంల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల మనిషి శ్రీరాములు అతనికి పొంబమూర్తి ఆశీర్వచనం ఇచ్చారు ఇతను చనిపోయేదాకా వ్రతం సాగించే మనిషని పొంబమూర్తికి తెలుసు గాంధీగారితో మనకు కొత్తయుగం ఆరంభిస్తైంది అల్లాగే శ్రీరాములు గారితో మళ్ళీమనకు ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడమం సంతోషించదగ్గది. మన మంతా ఒకమార్గంలోకి నడిచే కాలం వచ్చింది మద్రాసును చీఫ్ కమిషనరు రాష్ట్రం చేస్తే ఎవరికీ చిక్కు లేకుండా అందరూకలసి ఉండవచ్చునని అభిప్రాయ పడ్డాడు. అది తెలియకుండా నిర్వివాద ప్రాంతాలలో రాష్ట్రంఇస్తే అతనికి చాలుఅని కొందరు వ్యాఖ్యానాలు ప్రారంభించారు.

"మనకు లోపల శత్రువులు పైన శత్రువులు, ఎక్కడెక్కడచిచా శత్రువులే. అతను బ్రతికిఉండి నేనుకోరేది ఇది అంటే 'కాదు నీవుకోరేది ఇది' అని చెప్పేవాళ్లు మనవాళ్లు కొందరు గాంధీగారి సిద్ధాంతాలద్వారా ఉపవాసం తుదిదాకా సాగిస్తానంటే అందుకు వ్యతిరేకవ్యక్తులు ప్రారంభించారు కొందరు శ్రీరాములు చీఫ్ కమిషనరు రాష్ట్రం కావాలని కోరి, ప్రాణాలు అర్పించారు. మద్రాసును చీఫ్‌కమిషనరు రాష్ట్రంగ నెహ్రూ చేస్తాడా? కాయ్యడా? ఇదే ఇప్పుడు పరీక్ష మూడువాళ్లగోలలు చూద్దాం. పదిపన్నెండు రోజుల్లో ఏమీ జరక్కపోతే మనం ఏమిచెయ్యాల్సిందీ అలోచించికార్యక్రమంనిర్ణయిద్దాం"

"పండిత్ నెహ్రూ తిప్పను పలహాల్లో పడిపోయి శ్రీరాములు బ్రతికి ఉండగా న్యాయం గుర్తించలేకపోయాడన్నారు. అసలు కొత్త రాజ్యాంగం పేడ్యూల్లో మేము అర్జీ ఇచ్చినప్పుడే చెర్చిఉంటే శ్రీరాములు ఉపవాసం చేయవలసి ఉండేదిగాదు. మానీ ఉపవాసం ప్రారంభించాక నైనా ఎందుకు ఉపవాసం చేస్తున్నాడో అయిన గమనిస్తే ఈ విపత్తు తిప్పేది. శ్రీరాములు చచ్చాడని మనం అనుకుంటున్నాము. శ్రీరాములు చావలేదు. అతిన్ని ఏమంటారు? అమరజీవి. అంటే బ్రతికి ఉంటేగా. బ్రతికి ఉండే మనిషి అన్నమాట అతిను చచ్చాడనడం కన్నా బుద్ధిహీనతలేగు. అతిను మన అందరిలో ప్రవేశించాడు. దేవుడు సర్వత్రా వ్యాపించిఉన్నటుల మనలో వ్యాపించి పనిచేస్తున్నాడు. అందువల్ల అతిను చెప్పినమాటలను మనం క్రియలో పెట్టి వర్తించాలి. అది తెలుసుకుంటే కష్టంపనికాదు"

"నెహ్రూ తెలుసుకుంటే శ్రీరాములు అదర్శం అతిను బ్రతికిఉండగానే అమలు జరిగిఉండేది ధార్ కమిటీ వ్యవహారమంతా సాకల్యంగా పరిశీలించి మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యమన్నది. అది శ్రీరాములు కోరాడు అతిను అన్యాయమైన దేమీ కోరలేదు. మనం శ్రీరాములను పోగొట్టుకున్నాము అయితే కోటి మంది శ్రీరాములు వస్తారు. నెహ్రూ తండ్రి నాకు తెలుసు. అతిను చాలా మంచివాడు. నెహ్రూగూడా బుద్ధిమంతుడే అయితే ఈ సందర్భంలో న్యాయంగ వర్తించలేకపోయారు 58 రోజులు ఇతిను ఉపవాసం చేసినా కదలిక పుట్టలేదు. దీనితో దేశంలో కదలిక పుట్టింది కుర్రాళ్ళు రైట్లు ఆపడం మొదలెట్టారు ఎందుకర్రా ఈపని కూడదంటే-55 రోజులు ఉపవాసం చేసినా 56 రోజులు చేసినా 57 రోజులు చేసినా ప్రభుత్వానికి మీమ కుట్టినట్లయినా లేదు అన్ని గంటలూ రైలు నాపివేస్తాము అన్నారు మనకంటే వాళ్ళకు ఎక్కువ తెలుసు. మనం వాళ్ళకు చెప్పలేము. అయితే మొదట్లో బుద్ధివంతంగా న్యాయం మీద పని చేశారు ఇవాళ తిట్టేలైపోయారన్నారు. దానికి వాళ్లు కారణంగాదు. మనమూ గారు నెహ్రూ కొంతకాలం ఇలానే వ్యవహరిస్తే దేశాన్ని, ప్రజలనుగూడా పోగొట్టుకుంటారు వ్యవహారం కష్టమైపోయాక-నేను అందు లోంచి వచ్చేస్తే తెలిసి వస్తుంది మా పని బయటకుగూడా వచ్చేశాను. అతిను ఇంకా గ్రహించుకోలేదు. పత్రికలుగూడా పక్షమంగా వచనటం లేదు. అంతా పరిగ్గా నడిచుకు పెట్టు చేసే బాధ్యత మనపై ఉంది."

"శ్రీరాములుగారు తమ గాంధీ మార్గాన్ని అనుసరించి మన్ని ఆ మార్గాన్ని అనుసరించమన్నారు దార్ కమిటీ వ్యవహారమంతా సాకల్యంగా పరిశీలించి మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యమన్నది. అది శ్రీరాములు కోరాడు అతిను అన్యాయమైన దేమీ కోరలేదు. మనం శ్రీరాములను పోగొట్టుకున్నాము అయితే కోటి మంది శ్రీరాములు వస్తారు. నెహ్రూ తండ్రి నాకు తెలుసు. అతిను చాలా మంచివాడు. నెహ్రూగూడా బుద్ధిమంతుడే అయితే ఈ సందర్భంలో న్యాయంగ వర్తించలేకపోయారు 58 రోజులు ఇతిను ఉపవాసం చేసినా కదలిక పుట్టలేదు. దీనితో దేశంలో కదలిక పుట్టింది కుర్రాళ్ళు రైట్లు ఆపడం మొదలెట్టారు ఎందుకర్రా ఈపని కూడదంటే-55 రోజులు ఉపవాసం చేసినా 56 రోజులు చేసినా 57 రోజులు చేసినా ప్రభుత్వానికి మీమ కుట్టినట్లయినా లేదు అన్ని గంటలూ రైలు నాపివేస్తాము అన్నారు మనకంటే వాళ్ళకు ఎక్కువ తెలుసు. మనం వాళ్ళకు చెప్పలేము. అయితే మొదట్లో బుద్ధివంతంగా న్యాయం మీద పని చేశారు ఇవాళ తిట్టేలైపోయారన్నారు. దానికి వాళ్లు కారణంగాదు. మనమూ గారు నెహ్రూ కొంతకాలం ఇలానే వ్యవహరిస్తే దేశాన్ని, ప్రజలనుగూడా పోగొట్టుకుంటారు వ్యవహారం కష్టమైపోయాక-నేను అందు లోంచి వచ్చేస్తే తెలిసి వస్తుంది మా పని బయటకుగూడా వచ్చేశాను. అతిను ఇంకా గ్రహించుకోలేదు. పత్రికలుగూడా పక్షమంగా వచనటం లేదు. అంతా పరిగ్గా నడిచుకు పెట్టు అన్నారు.

"ఇది వాకు తోచిన పరిష్కార మార్గం కాదు ఇది పద్ధతిగాగు. మన రాజధాని ఈ నగరంలో అంతా వద్దు అని అంటే నేను ఏమంటాం? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి సామరస్యంతో పరిష్కరించుకోగలమనడంలో నాకు సందేహం లేగు" అని గూడా మా మామగారు అన్నారు. మద్రాసు చీఫ్‌కమిషనరు రాష్ట్రం కావడం వారి అభిమతం. కాని మద్రాసుకోసం ఎందుకు ఉపవాసం వివరదా రాదా? అని అడిగితే "నేను చచ్చిపోవాలని చెయ్యడంలేదు మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటంకోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను రాకపోతే చచ్చిపోతాను. నేనుపోతే దీన్ని సాధించడానికి ఎవరికైనా ఆ పని చెయ్యడానికి అవకాశం ఉండవచ్చు" అని శ్రీరాములుగారు నాతో మరోసారి అన్నారు.

"అయితే మనం శ్మశాన వైరాగ్యంతో ఇంటికి తిరిగి పోరాదు ఇక్కడ ఒక పురాణం ఒకమహాదాదర్శం కోసం పూర్ణాహుతి అయింది. శ్రీరాములుగారు చీఫ్‌కమిషనరు రాష్ట్రం కోరతే దనటం బూటకం. వారు కోరింది, వారికి ప్రియమైనదిఅది అయితే నాయకులంతా కలసి నిర్వివాదరాష్ట్రం తిప్పరాదంటే ఆయన ఒప్పుకోవడానికి ఏమద్రాసువగరంలో పుట్టి,ఏమద్రాసు నగరంలో అయితే ఆయన చెరిగి, ఏ మద్రాసు నగరంకోసం ఆయన మట్టి అయ్యాడో, ఆయన బ్రతికిఉన్నంతి కాలం పట్టణాంధ్రులు కన్నె తియినా చూచారుకాగు. అది నేను ఏచారిస్తున్నాను, పోనీ ఆయన పోయాక వారికి దయ వచ్చినందుకు సంతోషం. శ్రీరాములుగారు ఏ ఆదర్శాల కోసం అయితే ప్రాణాలను అర్పించారో దానికోసం పట్టణాంధ్రులు, యావదాంధ్రజాతి కంకణంకట్టుకొని, వారి ఆదర్శం ఫలించేదాకా విశ్రమించరాదని నా మనవి"

సభ ప్రారంభంలో ఘంటసాల వెంకటేశ్వరరావు, మోపర్తి దాసుగారలు ఆంధ్రజాతీయ వీరగీతాలలో ప్రబోధం చేశారు 9 గంటలకు శ్రీరాములుగారి గౌరవార్థం వచ్చిన జనులు దహనసంస్కారాల అనంతరం జయధ్వానాలతో వెళ్లిపోయారు

మహాప్రస్థానానికి బయలుదేరిన శ్రీరాములుగారి భౌతిక దేహం.

శ్రీరాములుగారి మృతికి సానుభూతి సభ

బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను గురువారం 18 వ తేదీ సాయంత్రం 6 గం లకు వరదాసు త్యాగయ్యస్వామి సభికి ఉదయవర కోవెలకెదురుగా 'సుధానిధి' వద్ద పొట్టి శ్రీరాములుగారి మృతికి సంతాపము తెలుపు బహిరంగ సభ జరుగును తెన్నేటి విశ్వనాథం స్వామి వెంకటాచలంచెట్టి ప్రభృతులుఉపన్యసించెదరు.

సానుభూతి సందేశం

సాంబమూర్తిగారి కృతజ్ఞత

పొట్టి శ్రీరాములుగారి మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి చూపిస్తే అనేక తంతులు బులుసు సాంబమూర్తిగారికి వచ్చినవనీ, వాటికన్నిటికీ ప్రత్యేకముగా సమాధాన మలివ్వడం సాధ్యంగాదనీ, సానుభూతి సందేశములన్నిటికి కృతజ్ఞతను తెలియచేస్తూ సాంబమూర్తిగారిపక్షాన వారి కార్యదర్శి ఒక ప్రకటనచేశారు.

భద్రాచలం కాంగ్రెసు కార్యవర్గం రాజీనామా

కోయ జన సేవాసంఘం అధ్యక్షులు శ్రీ టి ఎమ్. ఎస్ సుందరరావుగారి అధ్యక్షతన వివిధ పక్షాలవారు నేడు సమావేశమై ఆంధ్రరాష్ట్రోద్యమంలో ఆత్మపరిత్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల సంతాపం తెలిపారు. రుకాణాలు, పాఠశాలలు మొదలయిన వన్నీ మూసివేయబడినవి. రాజీ ప్రభుత్వం వరించాలి నెహ్రూ తిక్కుణమే ఆంధ్రరాష్ట్రి ఏర్పరచాలి అనే నినాదాలతో విద్యార్థులు పెద్ద ఊరేగింపులు జరిపారు. భద్రాచలం తాలూకా కాంగ్రెసు సంఘం కార్యవర్గ మంతా నేడు రాజీనామా చేసింది. బస్సులు మొదలయిన వాని రాకపోకలు ఆగిపోయినవి.

స్పీకరుకు విశ్వనాథంగారి రాజీనామా

మద్రాసు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ తెన్నేటి విశ్వనాథం గారు స్పీకరుకు ఈ విధంగా జాబు వ్రాశారు "ఆంధ్రరాష్ట్ర సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని నేను సర్వదా విశ్వాసంకల్గి ఉన్నవాణ్ణి అయితే ఆంధ్రుల సహజమైన, సబబైన రాష్ట్ర నిర్మాణ వాంఛపట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రదర్శించిన నిర్దాక్షిణ్యాన్ని వైఖరి అలక్షత్వమూలవల్ల ఒక త్యాగమూర్తి నుంచి ఆంధ్రదేశానికి, యావద్భారతానికిగూడా ఎంతో నష్టం వాటిల్లినది. రకి రోజులు ప్రాయోపవేశం చేసి శ్రీరాములుగారు ఆత్మబలిదానం చేయడంలో నూత్న వాతావరణంనిర్మించింది. అందువల్ల కొంతికాలంవరకు శాసన సభాప్రాంగణంలో గాక బాహ్యత్రయం బయట ఉన్నదని నేను గుర్తించాను. అందువల్ల నేను మా శాసన సభ్యత్వానికి రాజీనామాను తిమకు యి ఎదురూలకంగా పంపుకొంటున్నాను ఇందులో ఎవ్వరిపేడగాని నాకు ద్వేషంలేదని తెలుపుతున్నాను. నేను సభ్యునిగా ఉన్నంతవరకు తాము నా పేడ ప్రదర్శించిన సౌజన్యమునకు మర్యాదకు సర్వదా కృతజ్ఞుడను. శాసనసభలో నాపేడ తమవలెనే దయచూపిన సహోపభ్యులందరికు గూడా కృతజ్ఞతాభివందనములను అర్పిస్తున్నాను"

ముఖ్యమంత్రికి లేఖ

విశ్వనాథంగారు తమ రాజీనామా కారణాలను తెలియజేస్తూ మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారికి ఒక లేఖ వ్రాస్తూ తమకు ఎవరిపేడ ద్వేషము లేదనీ, ముఖ్యమంత్రి వారిపేడ మంత్రులు, గత 8 మాసములుగా తమపేడ ప్రదర్శించిన ఆదరాన రాగములకుకృతజ్ఞుడనని తెలియజేశారు.

సుబ్బాతాతరాజు, నారాయణ రాజుగార్ల రాజీనామా

విజయవాడ, డిసెంబరు 17: మద్రాసు అసెంబ్లీ సభ్యులు శ్రీదంతులూరి నారాయణరాజు (ఉండి), భూపతి రాజు సుబ్బాతాతరాజు (భీమవరం) గార్లు తమ శాసన సభ్యత్వములకు రాజీనామాఇవ్వ నిశ్చయించినట్లు ఇక్కడికి టెలిఫోను ద్వారా వార్తఅందినది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వైఖరికి నిరసనగా తాము పని చేస్తున్నట్లు వారు తెలియజేశారు

తమ రాజీనామాలను తక్షణం మద్రాసు ప్రభుత్వానికి పంపుతున్నట్లు కూడా వారు తెలియజేశారు.పి. టి ప్ర

రాజకీయ బాధితుని భూదాన పరిత్యాగం

అరవిందపాదసేవాసంగులు తమకు వైజాగ్‌లో ప్రభుత్వంవారు ఇచ్చిన ఐదెకరాల భూమిని ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంయెడ ప్రభుత్వంవారు ప్రదర్శిస్తున్న ఆలస్యానికి అసమ్మతి సూచకంగా తిరిగి ఇచ్చివేస్తున్నామని ప్రకటిస్తున్నారు.

అభ్యుదయ కళాసమితి సానుభూతి

అభ్యుదయ కళాసమితి తరపున శ్రీ కాపీ ధర్మారావు, శ్రీ కొడవటిగంటి కుటుంబరావు, తుమ్మల వెంకట్రామయ్య, డా॥ రాజారావు, సుబ్బారావు, సత్యనారాయణ వానిరెడ్డి భావ్యక్షులూ, మూగవ పెద్ది గోఖలే, ఆంధ్ర, అని పెట్టి సుబ్బారావుగార్లు కలిసి ఆంధ్ర రాష్ట్ర సాధనకై అమరణ నిరశనవ్రతం కావించి అసువులుబాసిన శ్రీపొట్టి శ్రీరాములుగారికి తోహార్పర్పిస్తూ వారి కుటుంబానికి, ఆప్తులకు మిత్రులకు సానుభూతి తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

"శ్రీరాములుగారి ఆత్మబలికి ఎంతవరకు తాము బాధ్యులో మన జాతీయులు ఆత్మవిమర్శ గావించుకోవాలి దూరదృష్టియుక్తియుక్త విచక్షణ, కార్యదక్షతతో, వక్తిత్వ మాపేక్షిత గల్గియున్నట్లయితే శ్రీరాములుగారు ఆహుతి కావలసరం లేకపోయేది కదేమో. ఇప్పటికయినా అట్టి నిచేచనాశక్తితో దూరదృష్టితో పెలిగి పత్యేక రాంధ్రరాష్ట్ర నిర్మాణం కార్యరూపంలోకి తెచ్చి శ్రీరాములుగారి పవిత్రాశయాన్ని నెరవేర్చుతారని వివాదవిహీన ప్రాంతాలతో కూడిన రాష్ట్రనిర్మాణానికి ప్రతిబంధకాలు కల్గించవనీ ఆశిస్తున్నాము. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యమని రూడిగ తెలుస్తున్నది గాన శ్రీరాములుగారి నిర్యాణంలో ప్రజలు రెచ్చిపోక శాంత ముగ ప్రవర్తించాలి అని వారు ప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ సానుభూతి

మదరాసు, డిసెంబరు 16: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము నిమిత్తము బలిఅయిపోయిన శ్రీరాములుగారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ నిర్వివాద ప్రాంతాలతో పంటనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కోర్కెను బలపరుస్తూ తిమిళనాడు కమ్యూనిస్టు పార్టీ ఇవ్వాళ ఒక ప్రకటన చేసింది.

"ఏకాభిప్రాయం కాపాలనకుండా ఈ పద్ధతులో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందున ఈ సమస్య పరిష్కారమై మదరాసునగరము గురించి అన్యాయము ఆక్రమణము అయిన కోర్కెలను కోరుటకు స్వప్రయోజన పరులకు అవకాశం లభించకుండా వుండుటయేగాక శ్రీ పొట్టి శ్రీరాములు రక్షింపబడేవారవి" కూడా వారు ప్రకటనలో అన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 17:

బంగారు-వెండి వేటిమధ్యాహ్నం 1 గంటకు సవరన 1-8 ఎడ్వర్టుబోమ్మ పేల్సుటాక్సుతో పవరు	రు. 58-4-0
పెట్టాబంగారు తులం	రు. 81-12-0
మూస బంగారు	రు. 80-8-0
పీమవెండి తులం100 కి రెడి	150-8-0
వెండి తులం 1-8	రు. 1-9-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎక్సుకోస్టా గిడ్డంగులు మెషిన్- పేల్సుటాక్సుతో పవా) కొత్తబలాని	రు. 152-0-0
వేరుశనగనూనె ఎక్సు పెల్లర్ బిలో9% (500పౌ.) రెడి చిల్లరధర	రు. 805-0-0
టెంకాయనూనె (37½ పౌనుల గల అంబుమార్కు	రు. 29-12-9
ఎం.ఎస్. (బ్రాండ్ పత్రా)	29-12-9
ఎస్. "	రు. 29-8-9

పామ్ తైలం

500 పౌనులు గల బారెలు ఒకటికి తిరుపత్తూరు	రు. 345-0-0
పీలర్ లోటస్ స్పెషల్ బ్రాండ్ 87½ పౌ.	రు. 26-4-9

Edited, Printed & Published by
K. Ambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street Madras.